# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 209 | శనివారం 26-7-2025 | పేజీలు : 12 | వెల-3



## అపరిష్కృత సమస్యలు పరిష్కరించండి



**ఉద్యోగులలో అసంతృప్తిని చల్లార్చండి**

**సీఎంకు ఏపీఎన్జీజీవో నేతల విజ్ఞప్తి**

**సీఎస్‌తో ఏపీజీఈఏ నేతల సమావేశం**




# బుడమేరుపై భయమొద్దు

**తెలంగాణ వర్షాలతో బుడమేరుకు సంబంధం లేదు**

**బుడమేరు పుట్టింది, ప్రవహించేది ఎన్టీఆర్ జిల్లాలోనే..**

**అనేక వాగులు, వంకల సమాహారమే ఈ కాల్వ**

**గంపలగూడెం, ఏ.కొండూరు, మైలవరం, జి.కొండూరు**

**ఈ నాలుగు మండలాల వర్షపాతంపైనే బుడమేరు వరద**

**20 సెంటీమీటర్ల పైబడి వర్షం కురిస్తేనే వరద వచ్చే చాన్స్**

2లో

తెలంగాణా ప్రాంతానికి, బుడమేరు పుట్టుక ప్రాంతానికి మధ్యలో ఎత్తయిన కొండలున్నాయి. కాబట్టి తెలంగాణకు, బుడమేరు వరదకు ఎలాంటి సంబంధం లేదు. ఎన్టీఆర్ జిల్లాలో కురిసే భారీ వర్షాలకే బుడమేరు పొంగుతుంది. జిల్లాలోని గంపలగూడెం, ఏ.కొండూరు, రెడ్డిగూడెం, మైలవరం, జి.కొండూరు.. ఈ నాలుగు మండలాల పరిధిలో అత్యంత భారీ వర్షాలు కురిస్తేనే బుడమేరు ఉప్పొంగుతుంది. ఈ మండలాల పరిధిలో కిందటి సెప్టెంబరులో ఒక్క రోజులో 30 సెంటీమీటర్ల మేర వర్షం కురవటం వల్ల బుడమేరు ఉగ్రరూపం దాల్చింది.

## సారో హెూరు.. బెల్టు జోరు!




**పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వైనం**

**గిరిజన గ్రామాల్లో యథేచ్ఛగా విక్రయాలు**

**ఒక్కో బాటిల్‌పై రూ.50 వరకు అదనంగా వసూలు**

**పట్టించుకోని ఎక్సైజ్‌శాఖ**

2లో

## నేడు గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు బాధ్యతలు



# ఉత్తుత్తి ఆరోగ్య శ్రీ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



**మంచం తప్ప అన్ని కొనాల్సిందే**

**ఎం ఎస్ ఆర్ హాస్పిటల్ వ్యవహారం లోగుట్టు**

**పెరుమాళ్ళ కెరుక**

**ఒక్క బిల్లు కూడా ఇవ్వరు**

**పరీక్షించిన డాక్టర్ లకు ఫీజు ఇవ్వాల్సిందే**

**సకాలంలో అందుబాటులో లేని వైద్యులు**


**నిర్లక్ష్య వైద్యం...మహిళా మృతి**

**బాధితుల ఆవేదన**



2లో

## మత్తుకు చిత్తు



**పెడదారిపడుతున్న విద్యార్థులు**

**యూట్యూబ్‌లో చూసి మోటార్ సైకిళ్ల చోరీలు**

**ఆరునెలల్లో మద్యం సేవించి పట్టుబడిన 35మంది**

**గంజాయి వాడకం, విక్రయాల్లో మైనర్లు**

2లో

## కుప్పంలో 250 కుటుంబాలకు అండగా చంద్రబాబు..

**కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు**

**పేదరిక నిర్మూలన కోసం 'పీ4' కార్యక్రమం ప్రారంభం**

**ఈ పోరాటంలో తన కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములని వెల్లడి**

**'పీ4' లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**


**దత్తత తీసుకున్న కుటుంబాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన**

2లో



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో 250 కుటుంబాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపే లక్ష్యంతో ప్రభుత్వం

## కేంద్రం మౌనం.. ధన్‌ఖడ్‌కు విపక్షాల వీడ్కోలు విందు



# సారా హోరు.. బెల్టు జోరు!

సీతంపేట మన్యంలో ఎక్కడికక్కడే బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. నాటుసారా విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. మూడు పూలు.. ఆరు కాయలు అన్న చందంగా వాటి వ్యాపారాలు సాగుతున్నాయి. గిరిజన గ్రామాల్లో బహిరంగంగానే మద్యం, నాటుసారా విక్రయాలు జరుగుతున్నా.. ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అధిక ధరలకు అమ్మకాలు చేపట్టి లాభాలు ఆర్జిస్తున్నారు.

**ఇదీ పరిస్థితి..** సీతంపేట మండలంలో 25 వరకు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ప్రధానంగా మానాపురం, కొత్తకోట, పొల్ల, దోనుబాయి, గాడిదపాయి, కిల్లాడ, పూతికవలస, చినబగ్గ, మర్రిపాడు, జామితోట, గొయిది, కుసిమి, కోడిశ, కిండంగి, కుడ్డపల్లి, జగ్గడుగూడ సెంటర్‌తో పాటు మరికొన్ని చోట్ల బెల్ట్ దుకాణాలు ఉన్నాయి. రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా సీతంపేటలోని మద్యం దుకాణాల నుంచే నేరుగా ఆయా షాపులకు ఆటోల్లో మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్నారు. దీంతో బెల్టు నిర్వాహకులు గ్రామాల్లో యథేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నారు.

**జోరుగా అమ్మకాలు** ఒక్క సీతంపేటలోనే ఏడు వరకు బెల్టు షాపులున్నాయి. ఫాస్ట్‌ఫుడ్, కిరాణా, టిఫిన్ సెంటర్లలో యథేచ్ఛగా మద్యం విక్రయిస్తున్నారు. ఒక్కో మద్యం బాటిల్‌పై రూ.30 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి 12గంటల వరకు బెల్టు దుకాణాల్లో అమ్మకాలు జరుగుతున్నాయి. ఇకపోతే గొలుసు దుకాణాలకు పోటీగా నాటుసారా అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. కొంతమంది వ్యాపారులు సీతంపేటతో పాటు చుట్టు పక్కల గిరిజన గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలు, రవాణా వంటివి చేపడుతున్నారు. సారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం ఇతరాత్ర సరుకులను కొందరు బహిరంగంగానే విక్రయిస్తున్నారు. ఏదేమైనా ఏజెన్సీలో ఒక పక్క నాటుసారా.. మరోపక్క బెల్టు షాపులు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రూ.లక్ష కడితే చాలా?** సీతంపేట మన్యంలో గొలుసు దుకాణాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఒక్కో మద్యం బాటిల్‌పై వచ్చే ఆదాయం ఎక్కువగా ఉండడంతో బెల్ట్‌షాప్‌ల నిర్వహణకు వ్యాపారులు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఏజెన్సీలో ఏ గ్రామంలోనైనా బెల్ట్ దుకాణం పెట్టాలనుకునే వారు ముందుగా మద్యం దుకాణం నడుపుతున్న సిండికేట్ వ్యాపారులను కలవాల్సి ఉంటుంది. వారి అనుమతితో రూ.1లక్ష అడ్వాన్స్‌గా చెల్లించాల్సి ఉంటుంది. ఇదే కాకుండా గొలుసు దుకాణంలో స్టాక్ పెట్టుకోవడానికి మరో లక్ష కట్టాలి. అప్పుడే సంబంధిత మద్యం దుకాణం నుంచి బాటిళ్లను సరఫరా చేస్తారు. ఇలా ఏజెన్సీలో చాపకింద నీరులా ఈ దందా సాగుతోంది. ఈ ఏడాది జనవరిలో పండగ సీజన్ సందర్భంగా దోనుబాయిలో బెల్ట్ దుకాణాలకు మద్యం తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. బాధ్యులపై కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ వాసులు కోరుతున్నారు.

### ఎక్సైజ్ ఏఈఎస్ ఏమన్నారంటే...

'బెల్ట్‌షాప్‌ల నిర్వహణ చట్టపరంగా నేరం. అటువంటి దుకాణాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తాం. వాటి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపడతాం. నాటుసారా నిర్మూలనే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడతాం.' అని జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనా??థుడు తెలిపారు.

# ఉత్తుత్తి ఆరోగ్య శ్రీ



సమాజంలో ప్రతి మనిషి,మొదటగా దేవుణ్ణి పూజిస్తారు.అలాగే వైద్యో నారాయణ హరి అంటూ రెండవ స్థానంలో చికిత్స అందించే వైద్యులను కొలుస్తారు.ఈ నేపథ్యంలో తన వద్దకు వచ్చే రోగులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి,ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ నేటి ప్రైవేట్,కార్పోరేట్ ఆసుపత్రుల వ్యవహారాలు గమనిస్తే డబ్బులు వస్తే చాలు రోగులు ఏమైతేనేమి అన్న చందంగా పైసా వసూల్ అంటూ ప్రజలను నిట్టనిలువుగా దోపిడీ చేస్తున్నారు.ప్రజల ప్రాణాలు హరిస్తున్నారు.ఇలాంటి సంఘటనలు ఎన్ని జరిగిన నిర్లక్ష్యం వహిస్తున్న ఆసుపత్రులపై తూ తూ మంత్రపు చర్యలు.దీంతో నేడు వైద్యం ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన చెందుతున్న దిస్థితి నెలకొంది.కర్నూలు నగరంలో ఈ మధ్యకాలంలో చెన్నమ్మ సర్కిల్,శ్రీ చక్ర ఆసుపత్రి ఘటన మరువకముందే...ఎం ఎస్ ఆర్ ఆసుపత్రిలో ఘటన వెలుగులోకి వచ్చింది.కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు ప్రాంతం నుండి అనారోగ్యంతో కర్నూలు నగరం,నరసింహరావు పేట,ఎం ఎస్ ఆర్ ఆసుపత్రిని ఆశ్రయించిన మహిళా రోగి పట్ల నిర్లక్ష్యం వహించి,ప్రాణాలు బలికొన్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులను విషాదంలోకి నెట్టివేసింది.వివరాల్లోకి వెళితే... ఎమ్మిగనూరు,తిమ్మాపురం గ్రామానికి చెందిన మహాలక్ష్మి (35) మెరుగైన చికిత్స కోసం ఈ నెల 22వ తేదీన,మంగళవారం నగరంలోని ఎం ఎస్ ఆర్ ఆసుపత్రిని అశ్రయించింది.ఆసుపత్రిలో చేర్చుకునే ముందు సిబ్బంది ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందిస్తామని నమ్మబలికారు. వారిని నమ్మిన కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు.ఆ తరువాత ఆసుపత్రి బాగోతం బహిర్గతమైంది.ఒక మంచం తప్ప ప్రతి పనికి డబ్బులు చెల్లించాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు నిర్ఘాంతపోయారు.చివరకు ఎలాగైనా తన భార్య ఆరోగ్యం బాగుకావడం కోసం ఆసుపత్రిలోనే ఉండిపోవాల్సి వచ్చింది.అయినప్పటికీ మరుసటి రోజు సైతం వైద్యులు సమయానికి హాజరుకాలేదు.ఇలాంటి అత్యవసర సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో భయాందోళనకు గురైన రోగి బంధువులు వైద్యుల కోసం ఉదయం నుండి వైద్యుల కోసం సిబ్బందిని సంప్రదించగా అదుగో వస్తారు.ఇదిగో వస్తారు అంటూ సాయంత్రం వరకు వైద్యులు అందుబాటులో లేకపోవడం మహిళా అనారోగ్యం తీవ్రమై మృతి చెందింది. సాయంత్రం సమయంలో వైద్యులు తీరిగ్గా వచ్చి,హడావిడిగా మహిళను ఐసియులోకి తీసుకెళ్లి,మహాలక్ష్మి మృతి చెందినట్లు చావు కబురు చల్లగా చెప్పారు.అప్పటికే చికిత్స పేరుతో సుమారుగా రూ.35వేలుపైగా వసూల్ చేసినట్లు మహిళ భర్త రాఘవేంద్ర, కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చు చేసిన డబ్బులకు బిల్లులు అడిగితే కూడా ఏ ఒక్క బిల్లు ఇవ్వలేదని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించడంలో ఇంత నిర్లక్ష్యం వహించడం దుర్మార్గం అన్నారు.ఇలాంటి ఆసుపత్రులపై ఉన్నతాధికారుల నిఘా లోపం వల్లే ప్రైవేట్ ఆసుపత్రులు ఇష్టానుసారంగా ప్రజలను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు.చివరకు కుటుంబ సభ్యులు అగ్రహంతో తమకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని ఆసుపత్రి వద్ద ఆందోళన బట్టే పరిస్థితి నెలకొంది.బంధువులు ఆందోళన చేస్తే తమ ఆసుపత్రికి చెడ్డ పేరు వస్తుందని,ఆసుపత్రి యాజమాన్యం కొందరి మధ్యవర్తులతో చర్చలు జరిపి,చికిత్స కోసం చెల్లించిన డబ్బులు తిరిగి మహిళ కుటుంబ సభ్యులకు అందచేశారు.దీంతో ఘటన సద్దుమనిగింది.కర్నూలు నగరంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రతి రోజు ఏదో ఒక ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కేస్తున్నారు. కాని వైద్య రంగం ఉన్నతాధికారులు మాత్రం కళ్ళకు గంతలు కట్టుకున్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించాలని, నిబంధనలు పాటించని ఆసుపత్రులపై ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేయాలనీ, ప్రజల ఆరోగ్యం కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# బుడమేరుపై భయమొద్దు

**బుడమేరు పుట్టింది ఎన్టీఆర్ జిల్లాలోనే..** బుడమేరు పుట్టుక మన జిల్లాలోనే జరిగింది. ఏ.కొండూరు మండలం జమ్మలవాయిదుర్గం కొండపై బుడమేరు పుట్టింది. ఈ కొండపై పడిన వర్షపు నీరు, గంపలగూడెం మండలంలో కురిసిన వర్షపు నీటితో బుడమేరు ప్రారంభమవుతుంది. ఇలా కొంతదూరం ప్రయాణించాక పలు ప్రాంతాల్లో అనేక వాగులు, వంకలు కలుస్తాయి. ఇవన్నీ పొంగిపొర్లినపుడు బుడమేరు మహోగ్రరూపం దాల్చుతుంది. జమ్మలవాయి దుర్గం నుంచి ప్రవహించాక బుడమేరు చీమలపాడు దగ్గర పాలవాగులో కలుస్తుంది. అక్కడి నుంచి ఒక పాయ విడిపోయి మైలవరం మండలం మెర్సుమల్లి కొండవాగు, అనంతవరం కొండవాగు, మైలవరం కొండవాగు వద్ద జి.కొండూరు చేరుతుంది. మరో పాయ కూడా కూనపరాజుపర్వ నుంచి కొండవాగు, రెడ్డిగూడెం నుంచి వచ్చే కోతుల వాగులో కలిసి జి.కొండూరు చేరుతుంది. ఇక్కడే రెండు పాయలు కలిసి బుడమేరుగా రూపాంతరం చెందుతాయి. ఇక్కడి నుంచి బుడమేరు వెల్లటూరు, కందులపాడు, హెచ్.ముత్యాలంపాడు మీదుగా ముందుకు వెళ్తుంది. వెల్లటేరు వద్ద కొండవాగు ఒకటి కుంటముక్కల చెరువులో కలుస్తుంది. ఆ చెరువు నిండినప్పుడు నీరంతా బుడమేరులో చేరుతుంది. వెలగలేరు హెడ్ రెగ్యులేటరీ దగ్గరకు వచ్చేసరికి కొండపల్లి రిజర్వు ఫారెస్ట్ నుంచి పులివాగు వచ్చి బుడమేరులో మిళితమవుతుంది. ఇక్కడి నుంచి బుడమేరు డైవర్షన్ చానల్ ద్వారా ఎన్టీటీపీఎస్ మీదుగా వరదను కృష్ణానదిలో కలుపుతారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటరీ సామర్థ్యానికి మించి వరద వస్తే రెగ్యులేటరీ గేట్లు పైకెత్తి నీటిని దిగువకు వదులుతారు. ఇలా వెళ్లే ప్రవాహంలో కొండపల్లి రిజర్వు ఫారెస్ట్ నుంచి వచ్చే కప్పలవాగు (పినపాక), తొమ్మండ్రువాగు (కట్టుబడిపాలెం) కూడా కలుస్తాయి. విజయవాడ దిగువన ఉండే కుంపిణీ వాగు బ్రహ్మయ్యలింగం చెరువులోకి వస్తుంది. బ్రహ్మయ్యలింగం చెరువు పొంగితే చీమలవాగు ద్వారా పోలవరం కాల్వ దిగువన ఉన్న యూటీ నుంచి పురుషోత్తపట్నం చెరువులోకి వెళ్తుంది. ఆ చెరువు పొంగితే ముస్తాబాద మీదుగా బుడమేరులో కలుస్తుంది. ఈ చెరువు నుంచి వచ్చే మరో పాయ పురుషోత్తపట్నం రైల్వేగేటు సమీపం నుంచి జక్కలనెక్కలం మీదుగా బుడమేరులో కలుస్తుంది. ఇక అక్కడి నుంచి బుడమేరు విజయవాడ, ఎనికేపాడు యూటీ మీదుగా కొల్లేరు చేరుతుంది. **అపోహలొద్దు** బుడమేరు ప్రవాహం అనేది అనేక వాగు లు, వంకలు, చెరువుల సమాహారం. కొండవాగులు, రిజర్వు ఫారెస్ట్ నుంచి వచ్చే వాగులు, ఇతర వాగులన్నీ కలిస్తే బుడ మేరు మహోగ్రరూపం దాల్చుతుంది. కాబట్టి ఆయా మండలాల్లో గరిష్టంగా 20 సెంటీమీటర్ల పైబడి వర్షం కురిస్తే తప్ప వరద వచ్చే పరిస్థితి ఉండదు. తెలంగాణా ప్రాంతంలోని భారీ వర్షాలు, వాగుల ఉధృతిని చూసి బెజవాడ ప్రజలు భయ పడాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో జరిగే ప్రచారాలను నమ్మకుండా మన జిల్లాలో కురిసే వర్షపాతం ప్రాతిపదికన బుడమేరు వరదను అంచనా వేయొచ్చు.

# 500 కోట్లతో ఆలయాల పునర్నిర్మాణం

అంశాలపై అధ్యయనం జరుగుతోందన్నారు. దేవదాయ శాఖ కమిషనర్, కార్యదర్శుల నివేదికల ఆధారంగా ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో పదోన్నతులు కల్పిస్తామని, తద్వారా పూర్తిస్థాయి అధికారుల నియామకం జరుగుతుందన్నారు.

దేవాలయాల భద్రతలో మార్పులు తీసుకువస్తున్నామని, త్వరలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాన ఉత్సవాల వేళ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని, ప్రమాదాలు సంభవించకుండా తగిన వ్యవస్థను రూపొందిస్తున్నట్టు చెప్పారు. ఆయా ఆలయాల స్థితిగతులను అధ్యయనం చేసి భక్తులకు వసతి సౌకర్యాన్ని అభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించి, పనులు చేపడతామన్నారు. ఎన్ఎంఆర్‌ల క్రమబద్ధీకరణ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని, ఏళ్లుగా పనిచేస్తున్న వారిని తొలగించే ప్రసక్తే లేదని, వారికి న్యాయం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. అర్చకులు జీవితకాలం పనిచేసే విధంగా ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను సవరించాలని దేవాలయ స్థానాచార్యులు, ప్రధానార్చకులు మంత్రికి సూచించారు. దీనివల్ల భవిష్యత్తులో వైదిక వృత్తిలోకి యువత ప్రవేశించేందుకు దారులు మూసుకుపోతాయన్నారు. ఈ అంశంపై చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చందనోత్సవం సమయంలో గోడ కూలిన ప్రాంతంలోని మెట్లను తక్షణమే పునరుద్ధరించాలని ఈఓను ఆదేశించారు వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శనానికి వచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి పూర్తి అధికార లాంఛనాలతో ఈఓ వేంద్ర త్రినాథరావు ఆహ్వానం పలికారు. మంత్రి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. అనంతరం కప్పస్తంభం ఆలింగనం, గోదాదేవి అమ్మవారి సన్నిధిలో పూజలు తరువాత పండితులు చతుర్వేద స్వస్తి వచనాలతో ఆశీర్వచనాలీయగా, ఈఓ శాలువాతో సత్కరించి స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. మంత్రిని దేవదాయశ్శఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత, ఏసీ అన్నపూర్ణ, కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఈఓ శోభారాణి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

**పంచ గ్రామాల భూ సమస్యకు త్వరలో పరిష్కారం** సింహాచలం దేవస్థానానికి సంబంధించి పంచగ్రామాల భూవివాదానికి త్వరలో పరిష్కారం లభిస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గత నివేదికల ఆధారంగా 12,149 మంది నివాసితులకు తక్షణ ఉపశమనం కలిగించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ప్రత్యామ్నాయంగా దేవస్థానానికి స్థలాన్ని బదలాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ విషయాన్ని అడ్వకేట్ జనరల్ ద్వారా న్యాయస్థానానికి నివేదించామన్నారు. దీనిపై త్వరలోనే సానుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని, ఆ వెంటనే ఇళ్ల నిర్మాణాల క్రమబద్ధీకరణ చేపడతామన్నారు.

## అపరిష్కృత సమస్యలు పరిష్కరించండి

ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, వారిలో ఉన్న అసంతృప్తిని చల్లార్చటానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీఎన్జీజీవో అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం అమరావతి సచివాలయంలో ఏపీఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ జేఏసీ చైర్మన్ ఏ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు డిమాండ్లను సీఎం దగ్గర ప్రస్తావించారు. ఉద్యోగుల్లో ఉన్న ఆందోళన, వారి మనోభావాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, చాలావరకు అపరిష్కృతంగా ఉండిపోయాయని విద్యాసాగర్ ప్రస్తావించారు. ఈ ప్రభుత్వంపై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. పీఆర్‌సీ, డీఏ ప్రకటనల కోసం ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై కూటమి ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉందని, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులున్నప్పటికీ దశలవారీగా పరిష్కరిస్తానని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. సింగపూర్ పర్యటన తర్వాత ఉద్యోగుల సమస్యలపై చర్చిద్దామని చెప్పినట్టు తెలిసింది.

**ఈహెచ్‌ఎస్ పథకంపై...** ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సచివాలయంలో సీఎస్ విజయానంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస పథకం కింద మంగళగిరి ఎయిమ్స్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన సంఘాల వ్యవస్థను క్రమబద్ధీకరించాలని, ప్రధాన గుర్తింపు సంఘాన్ని ఉద్యోగులు నేరుగా ఎన్నుకునే విధానాన్ని రూపొందించాలని, రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని సూర్యనారాయణ కోరారు. ఏపీజీఈఏ ప్రధాన కార్యదర్శి రమేశ్‌కుమార్, సహ అధ్యక్షులు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమల స్థాపనకు చేయూతనివ్వండి

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే రక్షణ, ఏరోస్పేస్ పరికరాల తయారీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు సహకరించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు టీడీపీ ఎంపీల బృందం విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో రక్షణ, అంతరిక్ష పరిశ్రమల మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి కీలక ప్రతిపాదనలపై వినతిపత్రం అందించేందుకు శుక్రవారం రాజ్‌నాథ్‌సింగ్‌తో ఎంపీల బృందం భేటీ అయింది. ఆ బృందంలో టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

## కేంద్రం మౌనం.. ధన్‌ఖడ్‌కు విపక్షాల వీడ్కోలు విందు

**అనారోగ్య కారణాలతో ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ధన్‌ఖడ్**

**ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు**

**విందుకు ధన్‌ఖడ్‌కు ఆహ్వానం పలికిన విపక్షాలు**

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ప్రతిపక్షాలు వీడ్కోలు విందు ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అనారోగ్య కారణాల దృష్ట్యా ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేయగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దానిని ఆమోదించారు. అయితే, ఆయన రాజీనామాకు ఇతర కారణాలు కూడా ఉండొచ్చని ప్రతిపక్షాలు అనుమానిస్తున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల జరిగిన బీఏసీ సమావేశంలో ధన్‌ఖడ్‌కు వీడ్కోలు పలకాలని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేయగా, కేంద్రం ప్రభుత్వం స్పందించలేదని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు ఆయనకు వీడ్కోలు విందు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

## కుప్పంలో 250 కుటుంబాలకు అండగా చంద్రబాబు..

ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పీ4' (ప్రజా-ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం సచివాలయంలో 'పీ4' కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన 'పీ4' లోగోను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు ముఖ్యమంత్రికి 'చ%ఞూఎమీఖుతీస్త్రుఖుతీంప్త్రఅ%' (నేను మార్గదర్శిని) బ్యాడ్జ్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "దత్తత తీసుకున్న ఈ 250 కుటుంబాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత పూర్తిగా నాదే. వారి అభ్యున్నతి కోసం ఒక పక్కా ప్రణాళికను రూపొందిస్తున్నాం," అని స్పష్టం చేశారు. పేదరికంపై ప్రభుత్వం సాగిస్తున్న ఈ పోరాటంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేశామని, ఇప్పుడు అదే స్ఫూర్తితో 'పీ4' కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, దేశానికే ఆదర్శంగా నిలిచేలా దీన్ని తీర్చిదిద్దుతామని చంద్రబాబు వివరించారు.

## మత్తుకు చిత్తు

బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు చిత్తవుతున్నారు. పూర్తిగా బానిసలై డబ్బుల కోసం దొంగలుగా మారుతున్నారు. తల్లిదండ్రుల ఆశలపై నీళ్లుచల్లి కొందరు గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాల విక్రయాలు చేస్తూ జులాయిలుగా మారుతున్నారు. పోలీసులకు దొరికిపోయి జైళ్ల పాలవుతున్నారు. మొత్తంగా చిన్న వయసులోనే మత్తుకు బానిసలై వీధుల వెంట మోటారు సైకిళ్లపై రయ్ రయ్‌మంటూ తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ప్రధానంగా ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు ఎక్కువగా దారితప్పడం గమనార్హం. ఇందుకు ఇటీవల బాపట్ల జిల్లా అద్దంకిలో పట్టుబడ్డ ఇంజనీరింగ్ విద్యార్థులే ఉదాహరణ. ఫైనలియర్ చదువుతున్న వారు మోటారు సైకిళ్ల దొంగలుగా మారడం ఆలోచించాల్సిన విషయం. అలాగే మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఆరు నెలల్లో 35మంది విద్యార్థులు పోలీసులకు పట్టుబడ్డారు. అలాగే మైనర్లు గంజాయి విక్రయాలు చేస్తూ దొరికిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ ఆందోళన కలిగించే అంశాలు. కాగా యువతపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా కనిపిస్తోంది. చెడు వ్యసనాలకు బానిసలుగా మారేందుకు బాటలు వేస్తోంది. **యూట్యూబ్ చూసి దొంగలుగా మారారు** వివిధ ప్రాంతాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఒంగోలులో అద్దె రూంలో ఉంటూ ఓ ప్రైవేటు కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. మరో ఆరునెలల్లో బీటెక్ పట్టా చేతికి అందుతుంది. అయితే చెడు అలవాట్లకు బానిసలయ్యారు. వ్యసనాలకు, విలాసాలకు డబ్బు అవసరం పెరిగింది. దీంతో సులువుగా డబ్బు సంపాదించడం ఎలా అనే అంశంపై యూట్యూబ్‌లో వెతికారు. బుల్లెట్ మోటార్ సైకిల్‌ను తాళం లేకుండా ఎలా నడపాలి అనే అంశం వారిని బాగా ఆకర్షించింది. దీంతో దొంగతనాల బాట పట్టారు. సునాయాసంగా తాళాలు వేసి ఉన్న బుల్లెట్లు దొంగిలించడం ప్రారంభించారు. అంతే బాపట్ల జిల్లా అద్దంకి ప్రాంతాన్ని దొంగతనాలకు అనువుగా ఎంచుకున్నారు.

## తీరం దాటిన వాయుగుండం

తీవ్ర అల్పపీడనం శుక్రవారం ఉదయానికి వాయుగుండంగా బలపడి వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. తర్వాత రెండు, మూడు గంటల వ్యవధిలోనే పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ పరిసరాల్లో తీరం దాటింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, జార?ండ్ దిశగా పయనించనుంది. వాయుగుండం ప్రభావంతో శుక్రవారం కోస్తాలో అనేకచోట్ల మేఘాలు ఆవరించాయి. ఉత్తరాంధ్రలో పలుచోట్ల వర్షాలు కురిశాయి. ఉత్తర కోస్తాలోని ఓడరేవుల్లో మూడో నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. వాయుగుండం ఉత్తర ఒడిశా దిశగా రానున్నందున శుక్రవారం రాత్రి ఉత్తరకోస్తా, దక్షిణ ఒడిశాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. శనివారం ఉత్తర కోస్తాలో ఎక్కువచోట్ల, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గంటకు 40-50కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. కాగా, వాయుగుండం తూర్పు భారతం మీదుగా వాయవ్య భారతం వైపు పయనించి బలహీనపడిన తరువాత వచ్చే వారంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు. **కోస్తాలో వాన ముసురు** నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడం, వాయుగుండం ప్రభావంతో శుక్రవారం కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. అల్లూరి జిల్లా ముంచింగిపట్టులో గరిష్ఠంగా 46 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఉత్తర కోస్తాలోని పలు ప్రాంతాల్లో 10 మి.మీ. కన్నా ఎక్కువ వాన పడింది.

## నేడు గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు బాధ్యతలు

గోవా గవర్నర్‌గా నియమితులైన కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుతో పాటు ఆయన సతీమణి సునీలా గజపతిరాజు, కుమార్తె, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, మరో కుమార్తె విద్యావతిదేవి శుక్రవారం గోవా చేరుకున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఆ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. అశోక్ కుటుంబంతో పాటు ఆయన సన్నిహితులు, బంధువులు, పలువురు టీడీపీ నాయకులు ఇప్పటికే అక్కడకు వెళ్లారు.

# పైప్‌లైన్ మరమత్తు పనులు దిగ్విజయంగా పూర్తి





**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**యథావిధిగా అదే వేళల్లో తాగునీటి సరఫరా**

**ఆలస్యమయ్యే ప్రాంతాలకు ట్యాంకర్లతో సరఫరా**

**పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు**

**ప్రజల సంయమనానికి, సహకారానికి ధన్యవాదాలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో .. నగరానికి తాగునీరు అందించే వ్యవస్థలో ప్రధాన పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మత్తు పనులను శుక్రవారం మధ్యాహ్నం విజయవంతం పూర్తి చేసినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వపాథ్ తెలిపారు. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్ నగర్ పంప్‌హౌస్‌కు ముడినీరు అందించే 1200 ఎంఎం ప్రధాన పైప్‌లైన్, లీకేజీల కారణంగా గత మూడు రోజులుగా నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్‌లైన్ కోసం సుమారు 60 మందితో జాతీయ రహదారిపై దాదాపు 130 అడుగుల వెడల్పులో, 20 అడుగుల లోతులో లీకేజీల కోసం తవ్వడం జరిగిందని తెలిపారు. గత మంగళవారం నుండి ప్రారంభమైన పనులు, లీకేజీలను గుర్తించేందుకు నగరపాలక సిబ్బంది, హైదరాబాద్‌కు చెందిన అనుభవజ్ఞులైన నిపుణుల సహాయంతో రాత్రింబవళ్లు నిర్విరామంగా బాగా శ్రమించారని కొనియాడారు. రెండు రోజుల్లో పనులు పూర్తి అవుతాయని తొలుత భావించగా, అనుహ్యంగా 5 లీకేజీలు బయట పడటం కారణంగా, వాటిని మరమ్మత్తులు చేయడానికి అనేక ఆటంకాలు ఏర్పడటంతో కొంత ఆలస్యంగా శుక్రవారం మధ్యాహ్నానికి పనులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం నుండి యథావిధిగా తాగునీటిని సరఫరా చేస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. మునుపటి వేళల్లోనే ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్నామని, సరఫరా ఆలస్యమవుతున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. దీని కోసం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేశామన్నారు. గత మూడు రోజులుగా సంయనం పాటించి, నగరపాలక సంస్థకు సహకరించిన ప్రతి పౌరుడుకి, ప్రజాప్రతినిధులకు, జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టిన జాతీయ రహదారుల అధికారులకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాత్రింబవళ్లు శ్రమించి పనులను విజయవంతంగా చేయడానికి కృషి చేసిన ఇంజనీరింగ్ విభాగ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ అభినందనలు తెలిపారు. కాగా సంతోష్ నగర్ వద్ద పూర్తైన మరమ్మత్తు పనులను శుక్రవారం మేయర్ బి.వై. రామయ్య పరిశీలించారు. నగరపాలక కంట్రోల్ రూంను అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పరిశీలించారు.



# నిరుపేద వృద్ధులకు అన్నదానం.





**గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తా.**

**ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ .**

**అంగరంగ వైభవంగా జిపిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు.**

**వృద్ధాశ్రమంలో వృద్ధురాలితో కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్న జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, కమిటీ సభ్యులు.**

పల్లె వెలుగు నంద్యాల. రాష్ట్రంలో ఉన్న నిరుపేద గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తానని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ జన్మదిన వేడుకల్లో పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని రైతు నగరంలో ఉన్న ప్రతిభ వయోవృద్ధుల ఆశ్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వృద్ధురాలితో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆశ్రమంలో వందమందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ** అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్న గిరిజన ప్రజల శ్రేయస్సు కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ రాష్ట్రంలోఎక్కడ సమస్య ఉన్న తెలుసుకొని వారిని వెంటనే పరిష్కరించేందుకు జిపిఎస్ సంస్థ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ గిరిజన సమాజానికి అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా శంకర్ నాయక్ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఆయన అన్ని జిల్లాలు పర్యటిస్తూ గిరిజన బాగోగులు తెలుసుకొని వాటిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కార దిశగా కృషి చేసిన వ్యక్తి శంకర్ నాయక్ అన్నారు. అంతేకాకుండా 20 సంవత్సరాలుగా విద్యార్థి దశ నుండి గిరిజనుల హక్కుల కోసం, తండాల రాజ్యం కోసం, నడుం%స్త్ర% బిగించి ఉద్యమాలు చేపడుతూ గిరిజనులను చైతన్యవంతం చేస్తున్నారన్నారు. అందర్నీ ఏకం చేసేందుకు ఉద్యమ బాట మొదలుపెట్టారన్నారు. శంకర్ నాయక్ జన్మదిన సందర్భంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లాలో వివిధ పలు సేవా కార్యక్రమాల ద్వారా ఎంతోమంది నిరుపేదలకు, నిరాశ్రయులకు పండ్లు బ్రెడ్లు, అన్నదానం, రక్తదాన శిబిరం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారనీ అన్నారు. ఈ ఏడాది వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ వయో వృద్ధాశ్రమం నిర్వాహకులు సత్యనారాయణ, జిపిఎస్ నాయకులు కటారి కృష్ణ నాయక్, కాసులు నాయక్, స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బండి ఆత్మకూరు నారాయణపురం గ్రామాలలో ఫ్రైడే డ్రైడే



బండి ఆత్మకూరు పల్లి వెలుగు జూలై 25 : బండి ఆత్మకూరు నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారులు ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సమీరా ఆరోగ్య కార్యకర్త మోహన్ నాయక్ ఆశ వర్కర్లు సిబ్బంది కలసి ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించి ర్యాలీని చేపట్టారు. ప్రజలు మలేరియా డెంగు వ్యాధులకు గురి కాకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాల అన్న అంశాలపై అవగాహన కల్పించారు. బండి ఆత్మకూరులో ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక మాసం సందర్భంగా వాడని టైర్లలో నీటిని తొలగించి నిల్వ ఉన్న మురుగు నీటిలో అబేట్ సొల్యూషను ను వేశారు. మురుగు కాలువలను పరిశీలించి ఆరో ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రజలకు వివరించారు. వాడుక లేని గచ్చులలోని నీటిని తొలగించి ప్రజలకు డెంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధులను గురించి తెలియజేశారు. ప్రజలు తమ వంతుగా ప్రతి ఒక్కరు పరిసరాల పరిస్థితి గురించి తెలుసుకొని ఆరోగ్య సిబ్బందికి సహాయ సహకారమైన అందిస్తే ప్రజలకు అనారోగ్యాన్ని దూరం చేసే బాధ్యత మాజీ అంటూ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి విధులను సక్రమంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. వర్షాకాలం కావడంతో నీరు కలుషితమవుతుందని, నీటిని కాచి చల్లారిన తర్వాత వడపోసి నీరు త్రాగడం వల్ల అనారోగ్యానికి గురి కాకుండా ఉంటారని ప్రజలకు వివరించారు.



## ప్రతి ఒక్కరూ మార్గదర్శిగా ముందుకు రావాలి

**పి-4 కార్యక్రమం బంగారు కుటుంబాల నిర్మాణానికి ముందడుగు.**

**బంగారు కుటుంబాల దత్తత అంశాలపై అవగాహన.**



ఆదోని పల్లె వెలుగు జూలై 25 ఈ రోజు ఆదోని నియోజకవర్గంలో "జీరో పావర్టీ % 4" కార్యక్రమం స్థానిక డానిష్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా "మార్గదర్శి" పథకం ప్రాముఖ్యత, అలాగే బంగారు కుటుంబాల దత్తత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డీఎస్పీ, మున్సిపల్ చైర్మెన్, ఎంపీపీ, కార్పొరేషన్ ఛైర్మన్ లు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.వారు తమ ప్రసంగాల్లో సమాజంలోని ప్రతి ఒక్కరు ఒక మార్గదర్శిగా ముందుకు రావాలని, కనీసం ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుని ఆ కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఆదోని సబ్ కలెక్టర్ రెండు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటారని తెలిపినారు ఈ కార్యక్రమం పీ-4 (ప్రభుత్వం,ప్రైవేట్,ప్రజలు,పార్టిసిపేషన్) విధానంపై విశ్వాసం పెంచింది మరియు బంగారు కుటుంబాలు నిర్మాణానికి ముందడుగు వేసింది.

## వృద్ధులకు ఇంటి వద్దకు నిత్యావసర వస్తువులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 25: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జులై 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు 65 సంవత్సరములు పూర్తయిన కాటుదారులకు వారి ఇంటి వద్దకు వెళ్లి నిత్యవసర వస్తువులు అందజేయాలని తాసిల్దార్ పద్మావతమ్మ డీలర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గని ఆదేశాల మేరకు శుక్రవారం బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి మండలంలోని కాటుదారులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా రేషన్ సరుకులు పంపిణీ చేసి పంపిణీ శాతాన్ని పెంచాలని కోరారు. పంపిణీ సక్రమంగా చేయకపోతే డీలర్ల పై చర్య తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ హెచ్చరించారు. బండి ఆత్మకూరు గ్రామంలో రేషన్ కార్డులో యందు ఈ కేవైసీ తంబులు పెండింగ్లో ఉన్నాయని తాసిల్దార్ అన్నారు. వినియోగదారులు డీలర్ల వద్దకు వెళ్లి తరితగతిన ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ విషయాలన్నింటిని గ్రామ రెవెన్యూ కార్యదర్శిలు పరిగెను పరిగణలోకి తీసుకొని పనిచేయాలని తాసిల్దార్ ఆదేశించారు.

## గడియారం ఆసుపత్రి తనిఖీ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూల్ పాతబస్తీలోని మున్సిపల్ కమిషనర్ పరిధిలో ఉన్న గడియారం ఆసుపత్రిని తనిఖీ చేసి ఆసుపత్రికి సంబంధించిన డెవలప్మెంట్ మరియు మాన్ పవర్, వైద్య సిబ్బంది, వైద్య సేవల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన డెవలప్మెంట్ మరియు పేషెంట్లకు వైద్య సేవలు అందించడానికి నా వంతు గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో డా.వెంకటరమణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, గడియారం ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, డా.అమర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థాయి సంఘ అభ్యర్థుల నామినేషన్లు పరిశీలించారు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు వేసిన అభ్యర్థుల నామినేషన్ల పత్రాల పరిశీలన ప్రక్రియ శుక్రవారం నిర్వహించారు. నగరపాలక కార్యాలయంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అధ్యక్షతన అభ్యర్థుల సమక్షంలో పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, సక్రమంగా ఉండటంతో అన్నింటినీ ఆమోదించినట్లు అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సినియర్ అసిస్టెంట్ జిఎం శ్రీకాంత్, అభ్యర్థులు నారాయణ రెడ్డి, షేక్ అహ్మద్, కార్పొరేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సిపిఐ పోస్టర్లు విడుదల డోన్ లో జరగబోయే మహాసభకు తరలిరండి

**కార్మికులు కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ పిలుపు**



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి :- కొలిమిగుండ్ల సిపిఐ పోస్టర్ల విడుదల ఈనెల నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నిర్వహించి సిపిఐ రెండవ జాతీయ మహాసభల కరపత్రము కొలిమిగుండ్ల మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా కొలిమిగుండ్ల సీపీఐ కార్యదర్శి బోయ సూర్యనారాయణ, ఏఐటియుసి మండల ప్రెసిడెంట్ వడ్డే మహేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీ కార్మిక వ్యవసాయ కర్షక పేదలను ఇచ్చిన హామీలను నెరవేర్చక నిరుద్యోగులకు యువతకు నిరాశ చూపిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయలేక సాకులు చెబుతూ తప్పించుకుంటుందని అన్నారు సిపిఐ ఎర్ర జెండా కార్మికులకు కూలీల నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు దూసుకు వెళుతున్నది ఈ సిపిఐ ఎర్రజెండా ఇప్పటికీ వంద సంవత్సరములను పూర్తి చేసుకుని నిరువిరామంగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నది నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఈనెల 30 31వ తేదీలలో జరిగే రెండవ జాతీయ మహాసభలకు కార్మికులు మేధావులు ఉద్యోగులు వ్యాపారస్తులు ఈ మహాసభలకు తమ యొక్క హార్దిక ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభలను జయప్రదం చేయవలసినదిగా కొలిమిగుండ్ల సీపీఐ కార్యదర్శి బోయ సూర్యనారాయణ పిలుపునిచ్చారు అనంతరం జిల్లా మహాసభలను కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ బోయ సూర్యనారాయణ, ఏఐటియుసి వడ్డే మహేష్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్, కంబగిరి స్వామి, దేవా, నాగరాజు, కళ్యాణ్, కంబయ్య, నన్నే మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం.

### కె.జి నుండి పి.జి.వరకు విద్యారంగ సమస్యలను పరిష్కారం కోరుతూ విజయవాడలో ధర్నా చౌక్ లో మహా ధర్నా

### విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల ఎప్పుడు.

### పి.డి.ఎస్.యు జాతీయ కన్వీనర్ రామకృష్ణ, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్.

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రంలో విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, పి.డి.ఎస్.యు జాతీయ కన్వీనర్ రామకృష్ణ,రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం విజయవాడ నగరంలో ధర్నా చౌక్ ఎదుట కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ పి.డి ఎస్.యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జాతీయ కన్వీనర్ రామకృష్ణ, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్స్ స్కాలర్షిప్లు నేటి వరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టం పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. పుస్తకాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్న వారిపై నేటి వరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అద్దభవనాల్లో ఆకలి కేకలతో ఆలమటిస్తున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మెటిక్, మెస్ చార్జీలు పెంచాలని హాస్టల్ విద్యార్థులకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాడు యువగళం పాదయాత్రగా ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 50 వేల అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో




నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు విదేశీ పర్యటనలు చేయడం దారుణమని అన్నారు. విద్యార్థి విద్యార్థులు రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, అదనపు బకాయి పడిపోయింది అని తెలియజేశారు. జీవో 77 వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కేజీ నుంచి పీజీ వరకు విద్యకు దూరము అవుతున్నారని తెలియజేశారు . 2024-25లో తల్లికి వందనం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు . నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు ,రాష్ట్ర నాయకులు సోమశేఖర్ ,షాహీద్,నవీన్, వినోద్,కిరణ్,వంశీ, వివిధ జిల్లాల జిల్లాలో ప్రతిరిధులు తదితరులు పాల్గొన్నారు.

## "మట్టిలో చేతులు - హృదయంలో దేశం" నినాదంతో మొక్కలు నాటి చిన్నారుల్లో దేశభక్తి నింపుదాం".

### జమాఆతె ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు రఫీఖ్.

### పర్యావరణ పరిరక్షణకు చిన్నారులతో మంచి ఉద్యమంచైర్పర్సన్ మాభున్నిసా.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** జమాఆతె ఇస్లామీ హింద్ దేశవ్యాప్తంగా 25 జూన్ నుండి 25 జులై వరకు చిన్నారులతో పది లక్షల మొక్కలు నాటే జాతీయ ఉద్యమం నిర్వహిస్తుంది. ఈ నేపధ్యంలో నంద్యాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ముగింపు సమావేశం ఉర్దూ జూనియర్ కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జమాఆతె ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ ముహమ్మద్ రఫీఖ్, నంద్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ మహాబున్ని, కళాశాల ప్రిన్సిపాల్ కరీముల్లా , జేఐహెచ్ రాష్ట్ర మహిళా సహాయ కార్యదర్శి ఫిర్దౌస్ అఖ్తర్, కౌన్సిలర్లు సాయినాధరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, జేఐహచ్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్, ఐటా ఉపాధ్యాయ నాయకులు హాఫీజ్ జమా విద్యార్థులు పాల్గొన్నారు.ఛైర్మన్ మహబున్ని లాంఛనంగా మొక్కలు ప్రారంభించి జమాఆతె ఇస్లామీ చిల్డ్రన్ విభాగం ద్వారా పర్యావణాన్ని పరిరక్షించడానికి చేపట్టిన ఉద్యమాన్ని ప్రశంసించారు. అనంతరం జరిగిన సభలో జేఐహెచ్ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ రఫీఖ్ మాట్లాడుతూ పిల్లలో దేశభక్తి నింపటానికి, ప్రజలకు ఆక్సిజన్ ఇచ్చే, కాలుష్యం నియంత్రించే వృక్షాలను పెంచే అలువాటుకు నాందిగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ కరీముల్లా మాట్లాడుతూ ఆరోగ్యానికి గాలి వెలుతురు ఎంతో దోహదం పడుతాయని, జమాత్ మంచి దేశమంతటా మంచి సందేశం ఇస్తుందన్నారు. ఫిర్దోస్ అఖ్తర్ రాష్ట్ర వ్యాప్త ఉద్యమం వివరాలు , పుల్లలతో నైతిక విలువలు వివరించారు. ఈ సంధర్భంగా పిల్లలు ఆలపించిన గీతాలు, చిరు నాటకాలు అలరింపజేసాయి. మొక్కలు, వృక్ష సంపద పై నిర్వహించిన వ్యాసం, వక్తృత్వ పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

## అభిమాని కష్టాల్లో పాలుపంచుకున్న బాలకృష్ణ.

### నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు ఎన్. సజ్జద్ హుస్సేన్ సహకారంతో.



**ఆదోని పల్లె వెలుగు జూలై 25** ఆదోని సీనియర్ బాలకృష్ణ అభిమాని బద్రి స్వామి గత కొంత కాలం నుంచి లీవర్ సంబంధిత వ్యదితో బాధపడుతున్నారు, డాక్టర్లు పరీక్షించి వెంటనే ఆపరేషన్ చేయాలి, దానికి 20 లక్షలు ఖర్చు అవుతుంది అని తెలపడం జరిగింది.బద్రి స్వామి ఆర్థిక ఇబ్బంది ఉండడంతో, ఈ విషయాన్ని బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు ఎన్.సజ్జాద్ హుస్సేన్ తో కలిసి హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య బాబు దృష్టికి తీసుకోనిపోవడంతో, వెంటనే బాలకృష్ణ స్పందించి చికిత్స కొరకు 10లక్షల రూ/- ఎల్ ఓ సి ని ప్రభుత్వం నుంచి విడుదల చేపించడం జరిగింది.10లక్షల ఎల్ ఓ సి లెటర్ ఈరోజు బాలయ్య బాబు సతీమణి నందమూరి వసుందరమ్మ చేతుల మీదుగా హిందూపురంలో అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బద్రిస్వామి మాట్లాడుతూ బాలయ్య బాబు ఆదుకోకపోతె నేను చికిత్స చేపించుకోవడానికి ఇబ్బందికి గురైయ్యేవాడిని అని అన్నారు. బాలయ్య బాబు చేసిన ఈ సహాయం నా జీవితంలో మర్చిపోలేను అని అన్నారు. బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు సజ్జాద్ హుస్సేన్ మాట్లాడుతూ అభిమానులను కంటికి రెప్పలాగా కాపాడే హీరో మా బాలయ్య బాబు అని అన్నారు అయన అభిమానులుగా ఉన్నందుకు గర్వపడుతున్నాము అని తెలిపారు.

# బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు త్వరలో శాశ్వత పరిష్కారం.





### తాత్కాలికి మరమ్మత్తులు కొరకు 6 కోట్ల రూపాయల అవసరం.

### శాశ్వత మరమ్మత్తుల కొరకు 60 కోట్ల రూపాయలు అవసరం.

### కొత్త నీటి విడుదల సందర్భంగా జల హారతి కార్యక్రమం.

### ఆదోని శాసనసభ్యులు పీవీ పార్థసారథి వాల్మీకి.

**ఆదోని పల్లె వెలుగు జూలై 25** ఆదోని పట్టణానికి ఎన్నో సంవత్సరాల నుంచి తాగునీటిని అందిస్తున్న బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు మరమ్మత్తులు కోసం తాత్కాలికంగా 6 కోట్ల రూపాయలు మరియు శాశ్వత మరమ్మత్తులు చేయించేందుకు 60 కోట్లు రూపాయలు అవసరమవుతాయని దానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో సమస్యలను విన్నవించి పరిష్కారం చేయించుకునేందుకు మాట్లాడుతానని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు. ఈరోజు బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ దగ్గర్లోని ఎల్ ఎల్ సి కాలువలో కొత్త నీటిని విడుదల చేసిన సందర్భంగా జల హారతి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆదోని ప్రజలకు తాగునీటి సమస్య దశాబ్దాల కాలం నుంచి ఉందని అందుకు వారానికి రెండుసార్లు మంచినీళ్లు వస్తున్నాయని ఇప్పుడు మంచి వర్షాలు పడడంతో ఎల్ఐసి కాలువకు నీళ్లు రావడంతో వాటిని ఎస్ఎస్ ట్యాంకు మరియు ఆదోని రామ్ జల చెరువుకు మళ్లింపు చేసి పట్టణ ప్రజల అవసరాల దృష్ట్యా రెండు రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు.అలాగే ఎస్ ఎస్ ట్యాంక్ తాత్కాలిక మరమ్మత్తులు చేయించేందుకు ఆరు కోట్ల రూపాయలు ఖర్చవుతాయని ఈ విషయాన్ని కర్నూలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో టెండర్లు పిలిపించి పనులు చేయిస్తామని అన్నారు. దానితోపాటు ఎస్ఎస్ ట్యాంక్ శాశ్వత మరమ్మత్తులు చేయించేందుకు దాదాపుగా 60 కోట్లు అవసరం అవుతాయని ఈ విషయాల పైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వివరించి త్వరితగతిన ఈ సమస్య పరిష్కారం అయ్యేందుకు

వారి దృష్టికి తీసుకెళ్తానని ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు.కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్,కమీషనర్ కృష్ణ, ఎం ఈ సత్యనారాయణ, డి ఈ లు చలపతి,గోపినాథ,రామూర్తి, కౌన్సిలర్స్ సురేష్,చిన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నరసాపురంలో 'జీరో పావర్టీ - బంగారు కుటుంబాల గ్రామ సభ'




**రుద్రవరం పల్లె వెలుగు :** రుద్రవరం మండలం నరసాపురం గ్రామంలో సర్పంచ్ గుర్రం శాంతకుమారి, పంచాయతీ కార్యదర్శి వడ్డే రామకృష్ణ ఆధ్వర్యంలో 'జీరో పావర్టీ పి-4 బంగారు కుటుంబాల గ్రామ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు స్పెషల్ ఆఫీసర్ పి.ఆర్. ఏ.ఈ. కమల్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సభలో 'బంగారు కుటుంబాల'కు సంబంధించిన మార్గదర్శులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సుపరిపాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం





### 40 వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.

### కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ మీనాక్షి నాయుడు.

**ఆదోని పల్లె వెలుగు జూలై 25** ఆదోని పట్టణం 40వ వార్డులో టిడిపి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు నేతృత్వంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లాలో సుపరిపాలన తొలి అడుగు మొదటి దశలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో అన్యాయాలను అనుభవించారని, పింఛన్ల వంటి సంక్షేమ పథకాలు నిర్లక్ష్యం చేయబడ్డాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి, శాశ్వత సంక్షేమం చంద్రబాబు నాయుడితోనే సాధ్యమని మీనాక్షి నాయుడు స్పష్టం చేశారు. మహిళల సాధికారత కోసం టిడిపి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా "సూపర్ సిక్స్" పథకాన్ని ప్రస్తావిస్తూ, ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గం అబ్జర్వర్ ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి నేతలు ఉమాపతి నాయుడు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, కర్నూల్ పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, ఇతర ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, గుడిసే కృష్ణమ్మ,రామస్వామి, శంకర్, నీలకంతప్ప, బసవరాజు, కృష్ణారెడ్డి, అప్సర్ భాష, రంగన్న, తిమ్మప్ప, గుడిసె శ్రీరాములు, నరసింహులు, లక్ష్మీనారాయణ, యువరాజ్, నాగరాజు, అల్తాఫ్, అంజి, హుసేని, బ్రహ్మ, బిచ్చ అంజనప్ప,బాబులు, మహేష్, వెంకన్న, రసూల్, మహానంది, గిడ్డయ్య,శివ, కిష్టప్ప, వీరేష్, హర్ష, శ్రీదేవి, శ్రీరాములు, గోపాల్, పాల్గొనడం జరిగింది.

## ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం.... మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి.



**రుద్రవరం. జులై 25** ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వము పూర్తిగా విఫలమైందని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని ఆలమూరు, మందలూరు గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఎంపీపీ మబ్బు బాలస్వామి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ ప్రసాద్ రెడ్డి,నాయకులు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం కోసమే బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో చేపట్టే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రతి వైఎస్ఆర్సిపి శ్రేణులు కలిసి ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ప్రజలను నిలువునా ముంచారని ఆయన మండిపడ్డారు. అదే విధంగా రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం భాకి పడిందని అన్నారు. కనుక వారు చేసిన మోసాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి వచ్చే 2029ఎన్నికల్లో మన ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత వైసీపీ శ్రేణులదే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు హరి నారాయణ, నాగేశ్వర రెడ్డి, మాధవ్ గౌడ్, సూలం ప్రభాకర్, నరసింహయ్య శెట్టి, జయరాముడు, మందలూరు శ్రీనివాసరెడ్డి, వీర శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ గిరిజన సంక్షేమ పాఠశాల... మరియు సబ్ జైల్ ను తనిఖీ చేసిన జిల్లా జడ్జి

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 25 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని ఏపీ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలను నంద్యాల జిల్లా జడ్జి అమ్మన్న రాజా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు, రెవెన్యు శాఖ అధికారులతో కలిసి ఆయన హాస్టల్ ను పరిశీలించారు. పాఠశాల భవనం యొక్క పరిస్థితిని గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. కనుగొన్నారు. భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా మరో భవనంలోకి స్కూలు మార్చి విద్యార్థులకు ఒకవారం పాటు సెలవులను సెలవులను ప్రకటించినట్లు ప్రిన్సిపాల్ జడ్జికి వివరించారు. ఆళ్ళగడ్డ సబ్ జైలును సందర్శించిన జిల్లా జడ్జి పట్టణంలోని ఉపకారాగారాన్ని జిల్లా జడ్జి అమ్మన్న రాజా ఆకస్మికంగా తనిఖీ చేశారు. కారగారంలేని ముద్దాయిలతో జైలులేని సౌకర్యాలను, భోజన వసతి, వైద్యసదుపాయలను అడిగి తెలుసుకునారు. న్యాయవాదిని పెట్టుకోలేని ఆర్థిక స్తోమత లేని వారికి నాయ సేవా సంఘాల ద్వారా ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ షెల్వంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పైకప్పు కారుతోంది ప్రజాధనం తడిసిపోతోంది






### రుద్రవరం వ్యవసాయ కార్యాలయం దుస్థితి

**రుద్రవరం ప్రతినిధి జూలై 25 ( పల్లె వెలుగు** రుద్రవరం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, రైతు భరోసా కేంద్రం వర్షాలకు లీకై దయనీయ స్థితికి చేరింది. భవనం స్లాబ్ పై నీరు నిలువ ఉండి స్లాబ్ నుండి నీరు కారుతుండటంతో కార్యాలయం మొత్తం చెమ్మ చేరింది. సుమారు 40 సీడ్ బ్యాగులు తడిసిపోతున్నాయి. కార్యాలయంలోని విలువైన వస్తువులన్నీ వర్షపు నీటితో తడిసిపోతున్నాయి. కంప్యూటర్లు, ప్రింటర్లపై మాత్రమే కవర్లు కప్పి ఉన్నప్పటికీ, బెంచీలు, కుర్చీలు, ముఖ్యమైన రికార్డు పుస్తకాలు నీటితో తడిసి ముద్దవుతున్నాయి. ఖరీదైన, రైతులకు ఉపయోగపడే, ఎరువుల నమోదుకు వినియోగించే కియోస్క్ మిషన్ కూడా వర్షానికి తడిసిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం ఖరీఫ్ పంట నమోదు ప్రక్రియ జరుగుతున్నందున, పెద్ద సంఖ్యలో రైతులు కార్యాలయానికి వస్తున్నారు. కార్యాలయం లోపల తడిసిన వాతావరణం, దుర్వాసన కారణంగా కూర్చోవడం కాదు కదా, కనీసం నిలబడటానికి కూడా వీలు లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఈ విలువైన వస్తువులు తడిసి పాడైపోతే బాధ్యులు ఎవరు?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభంలోనే ఈ పరిస్థితి ఉంటే, అధిక వర్షాలు కురిస్తే కార్యాలయ కార్యకలాపాలు ఎలా జరుగుతాయని రైతులు గుసగుసలాడుకుంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి, తడిసిపోతున్న వస్తువులకు మరింత నష్టం జరగకముందే వాటిని సురక్షిత ప్రాంతానికి తరలించి కాపాడాలని కోరుతున్నారు. ఖరీదైన బల్లలు, యంత్రాలు ఇలా తడిసి పాడైపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సేవలు అందించే ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయం ఇలాంటి దుస్థితిలో ఉండటంపై అధికారులు తక్షణమే దృష్టి సారించాలి. యుద్ధ ప్రాతిపదికన భవనం లీకేజీ సమస్యను పరిష్కరించి, కార్యాలయంలోని విలువైన పరికరాలు, రికార్డులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.





## మహానంది క్షేత్రంలో శ్రావణమాస ఉత్సవాలు.



**మహానంది, పల్లె వెలుగు** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో శ్రావణమాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం దేవస్థాన కార్యాలయంలో అధికారులు, వేద పండితులు అర్చకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రంలో ఈ మాసం అంతా ప్రతి శుక్రవారం కామేశ్వరి దేవి అమ్మవారికి ఓ ప్రత్యేకత ఉండేలాగా అలంకారాలు, విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే మొదటి శుక్రవారం అమ్మవారిని గాజులతో, రెండవ శుక్రవారం పసుపు కొమ్ములతో, మూడవ శుక్రవారం పలు రకాల పండ్లతో, నాలుగవ శుక్రవారం పట్టు చీరలతో విశేష అలంకారాలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆగస్టు 8వ తేదీన సామూహిక వరలక్ష్మి వ్రతాలను నంద్యాలకు చెందిన దాత అవ్వారు గౌరీనాథ్, సరస్వతీ దంపతుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజలకు వచ్చిన మహిళలకు వాయినాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మాసం అంతా మహానందిలో జరిగే శ్రావణమాస పూజలకు కుంకుమార్చనలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ ఏఈఓ మధు, ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ, ఉప ప్రధానార్చకులు వనిపెంట జనార్ధన శర్మ, వేద పండితులు రవిశంకర అవధాని, హనుమంతరాయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని,శాంతరామ్ భట్,ఉప ప్రధాన అర్చకులు జనార్దన శర్మలు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం

## పోస్టర్ విడుదల పిల్లల హక్కులకు ప్రాధాన్యత

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడే ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కర్నూలులో కోనేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ఈ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పిల్లలకు న్యాయ పరమైన హక్కులు చాలా ముఖ్యం. బాల కార్మికులు, బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, బాల భిక్షాటన వంటి సమస్యలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. ప్రజలు ఈ తరహా ఘటనలను గమనిస్తే, వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, లేదా 112, 100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. పిల్లలకు రక్షణ, సంరక్షణ కల్పించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. పిల్లల హక్కుల కోసం పనిచేస్తున్న %జీబర్ =అస్త్రష్ట్రం టశీతీ జష్ట్రఅశ్రీసతీవఅ% బృంద సేవలను ప్రశంసించిన జిల్లా ఎస్ పి, తక్షణమే ఎఫ్ఐఆర్‌లు (%ఖీ×=ం%), జీడీలు (%+ఱం%) నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ భాగస్వామ్యంతో పోలీసు శాఖతో సమన్వయం బలపడినట్టు, పిల్లల రక్షణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతోందని వ్యాఖ్యానించారు. అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు జనజాగరణ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పిల్లల అక్రమ రవాణాలో పాల్గొనే వారికి కఠిన శిక్షలు విధించబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యుడు మధు సుధాకర్, %జీబర్ =అస్త్రష్ట్రం టశీతీ జష్ట్రఅశ్రీసతీవఅ% జిల్లా కోఆర్డినేటర్ మౌనిక, ఏరియా కోఆర్డినేటర్ ముని స్వామి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సుంకన్న, మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.




## సీయం సహాయ నిధి నుండి రూ. 13,44,591 చెక్కులు పంపిణీ చేసిన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు .



**బాపట్ల చీఫ్ బ్యూరో జూలై 25 పల్లె వెలుగు** కర్లపాలెం మండలం కొత్తనందాయపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలంలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు13,44,591 రూపాయల వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సిఎంర్ఫ్ చెక్కులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ :-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు

# పత్రికల్లో తప్పుడు కథనాలు సరికాదు

### న్యాయపరమైన చర్యలు తీసుకుంటా
### డాక్టర్ కోయ ప్రవీణ్,రాయలసీమ రేంజ్ డిఐజి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాజకీయ విద్వేషాలతో కొన్ని పత్రికలు నిరాదార తప్పుడు కథనలు ప్రచురణ చేయడం సరికాదని,అటువంటి పత్రికలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని రాయలసీమ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ పేర్కొన్నారు.ఒక ప్రముఖ పత్రికలో తనపై వ్యక్తిగతంగా టార్గెట్ చేసి, రాయలసీమలో అనకొండ ఐపిఎస్ వార్తను ప్రచురణ చేసిన నేపథ్యంలో రాయలసీమ రేంజ్ డీఐజి కోయ ప్రవీణ్ స్పందించారు.ఈ మేరకు జిల్లా డిఐజి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా డిఐజి కోయ ప్రవీణ్ మాట్లాడుతూ రాజకీయంగా అధికారులపై తప్పుడు వార్తలు ప్రచురణ చేయడం తగదన్నారు.గతంలో విశాఖపట్నంలో తాను ఎస్పీగా పని చేసిన కాలంలో గంజాయి సాగు పెద్దఎత్తున రవాణా జరిగినట్లు పేర్కొన్నారు.అదేవిదంగా అసంఘీక కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. ఆ సమయంలో వాటిని కట్టడి చేసిన పరిస్థితి ఉందన్నారు.అదేవిదంగా తాను పనిచేసిన ప్రాంతాలలో అసాంఘీక కార్యక్రమాలపై నిబద్ధతతో పని చేయడం కొందరు రాజకీయ దళారులకు నచ్చలేదన్నారు.దీంతోనే తనపై గతంలో అనేక కుట్రలు చేశారని అన్నారు.ఆ కుట్రలు సైతం ధీటుగా ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు.అదేవిదంగా ప్రస్తుతం కుట్ర పూరిత చర్యలకు ప్రయత్నం జరుగుతుందని చెప్పారు.అందులో భాగంగానే నేడు తప్పుడు వార్త ప్రచురణ చేయడం జరిగిందన్నారు.వ్యవస్థలో పాతుకుపోయిన దళారీల వల్ల నిబద్ధత కలిగిన అధికారులపై ఇలాంటి కుట్రపూరిత చర్యలు జరుగుతాయని చెప్పారు.ఏదిఏమైనా తనపై తప్పుడు వార్త ప్రచురణ చేసిన సంస్థ,సిబ్బందిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని డిఐజి తెలిపారు.

## మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి

### కడప జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు జేష్టాది భాస్కర్

**ప్రొద్దుటూరు జులై 24 పల్లె వెలుగు** మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు (జి. చెన్నయ్య వర్గం) మంచా నాగమల్లేశ్వరి పుట్టినరోజు వేడుకలు విశాఖపట్నంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయని మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ పుట్టినరోజు వేడుకలకు రాష్ట్రం నలుమూలల ఉన్న మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు ఆమె జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మాల మహానాడులో ఆమె ఉన్నత పదవులు పొందాలని జాతి గౌరవం కోసం పోరాడాలని, ఆమె నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, సుఖ సంతోషాల జీవితాలతో గడపాలని, ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కొమ్మతోటి పౌలు, ఒంగోలు జిల్లా అధ్యక్షులు మంచ సాయి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలి

**ప్రభుత్వ పాఠశాలల నిర్లక్ష్యంలో వహిస్తున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలు**
**కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు తొత్తులుగా మారిన కడప ప్రొద్దుటూరు ఎంఈఓలు**
**పిడియస్ యు ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి కార్యాలయం ఎదుట ఆందోళన**

**ప్రొద్దుటూరు జులై 24 పల్లె వెలుగు** కడప ప్రొద్దుటూరు ఎంఈఓలైన గంగిరెడ్డి,సావిత్రిలు అత్యంత అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శ్యామల్ వారికే వత్తాసు పలుకుతున్నారని,ఆర్జేడి వైఖరిని నిరసిస్తూ ఎంఈఓలను సస్పెండ్ చేయాలని కోరుతూ పిడిఎస్ యు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కడప నగరంలోని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ లేకుండా కార్పొరేట్,ప్రైవేట్ ప్లే స్కూల్స్ అనధికారికంగా అనుమతులు లేకపోయినప్పటికీ అనుమతులు ఇచ్చారని ఇందుకోసం ప్రతి నెల కడప,ప్రొద్దుటూరు ఎంఈఓలు గంగిరెడ్డి,సావిత్రిలు కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దగ్గర నుండి మామూలు తీసుకుంటున్నారన్నారుని ఆరోపించారు. కొత్త పాఠశాలల అనుమతుల విషయంలో లక్షలాది రూపాయలు తీసుకొని కనీస వసతులు లేకుండా అనుమతులు ఇచ్చారని ఇందులో స్వయానా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శ్యామల్ కూడా బాగముందన్నారు.కడప ప్రొద్దుటూరు ఎంఈఓల వ్యవహారం పైన గత నెలలో ఉపాధ్యాయుల బదిలీలల్లో లక్షలాది రూపాయలు డబ్బులు తీసుకున్నారని స్వయాన కడప జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ ఆరోపణలతో నోటీసులు ఇచ్చినప్పటికీ జవాబు ఇవ్వకుండా ఉండడంతో ఆర్టికల్ ఆఫ్ చార్జీస్ ను జారీ చేశారని, ఇంతవరకు పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శ్యామల్ స్పందించడం వేనక ఆంతర్యం ఏమిటిని ప్రశ్నించారు. అందుకే కడప ప్రొద్దుటూరు ఎంఈఓల అవినీతి అక్రమాల ప్రతి ఒక్క విషయంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ కూడా భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లను సస్పెండ్ చేయాలని వారికి మద్దతు పలుకుతున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ ను క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకులు కార్తీక్, పిడియస్ యు నగర నాయకులు రమణ,వెంకటేష్, సురేష్, శ్రీనివాసులు రెడ్డి, అక్రమ్,శివ,సుభాన్ భాష,ప్రసాద్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## రైతు యమ్.ద్వారకానాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రములో సిబ్బందికి రెండో రోజు శిక్షణా కార్యక్రమం

### సహజ సిద్ధ పద్దతులను అనురించే విధంగా సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలి.ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి మరియు డీపీఎం యస్.వి.ప్రవీణ్ కుమార్

ముద్దనూరు జూలై 24 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె రెవెన్యూ గ్రామంలో పకృతి వ్యవసాయ అభ్యుదయ రైతు మునగల ద్వారాకనాథ్ రెడ్డి గారి పొలంలో సహజ సిద్ద పద్దతులను అనుసరించే విధానాలను క్షేత్ర స్థాయి సిబ్బందికి ప్రయోగాత్మకముగా క్షేత్ర సందర్శన ద్వారా చూపించి నట్లు ఏడీ ఏ కె.రామ మోహన్ రెడ్డి గారు మరియు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీపీఎం యస్.వి. ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ సహజ సిద్ద పద్దతులను అనుసరించే విధానాలను సిబ్బందికి వివరించారు.రాబోయే రోజుల్లో ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అంటే సహజ సిద్ద పద్దతుల ద్వారా పండించే ఉత్పత్తులను తినాలి అని అన్నారు.ప్రతి రైతు సహజ సిద్ద పద్దతుల వైపు మొగ్గు చూపేలా వారికి క్షేత్ర స్థాయి సిబ్బంది అవగాహన కల్పించాలి అన్నారు.తదుపరి మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు ద్వారాకనాథ్ రెడ్డి గారి పొలంలో ప్రయోగాత్మకముగా అమలు చేసే విధానాలను,తయారు చేసిన కాషాయాలను ,వాడుకునే విధానమును సిబ్బందికి క్షేత్ర స్థాయిలో ప్రయోగాత్మకముగా తెలుసుకున్నారు.విత్తనం వేసే ముందు బీజామృతం ద్వారా శుద్ధి చేసే పద్ధతిని వివరించారు. అలాగే విత్తనం వేయుటకు ముందుగా విత్తన గుళికలను తయారు చేసి వర్షధార పొడి భూముల్లో విత్తుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. సహజ సిద్ద పద్దతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధముగా సిబ్బంది శిక్షణలో మెళకువలు నేర్చుకొని రైతులకు ఉపయోగపడాలి అన్నారు.సహజ సిద్ద పద్దతులను అనుసరించే రైతులకు కావాల్సిన కషాయాలను అభ్యుదయ రైతు



యమ్.ద్వారకా నాథ్ రెడ్డి స్వతహాగా తయారు చేసి తక్కువ ధరకె విక్రయిస్తారు అని కావాల్సిన రైతులు ఆ రైతు ను సంప్రదించి కొనుగోలు చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నాగ సుబ్బారాయుడు గారు మాట్లాడుతూ కషాయాలు గురించి,బీజా మృతం,ద్రవ జీవామృతం ,ఘన జీవామృతం తయారు చేసే విధానం,ఉపయోగ పడే విధనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది నూజహత్,ఐ. వి.రమణయ్య,రామ సుధ ,ముని భూపాలుడు, మరియు వ్యవసాయ,ఉద్యాన సిబ్బంది,ఆత్మ సిబ్బంది,అభ్యుదయ రైతులు రమణా రెడ్డి,లక్ష్మీ నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



వేంపల్లి జూలై 24 పల్లె వెలుగు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి రెడ్డిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మూలంరెడ్డి. ధ్రువకుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పలు సమస్యలపై వైఎస్ షర్మిలారెడ్డి తో నియోజకవర్గ ఇన్చార్జ్ ద్రవ కుమార్ రెడ్డి చర్చించారు. ముఖ్యంగా పులివెందుల మెడికల్ కాలేజీ, వేంపల్లిలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులతో పాటు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆమె పలు సూచనలు చేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేక ద్వారా నియోజకవర్గ సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

# సోమప్ప అందరివాడు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 25 పద్మశ్రీ మాచాని సోమప్ప ఎమ్మిగనూరు ప్రజలే కాదు దేశం గర్వించదగ్గ మహామనిషి. ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ లో 100 అడుగుల స్థంభానికి జాతీయ జెండా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి మునిసిపాలిటీని ఆదేశించాడు. జాతీయ జెండా ఏర్పాటు చేస్తే మాచాని సోమప్ప సర్కిల్ పేరు క్రమంగా జెండా సర్కిల్ గా గుర్తింపు పొంది సోమప్ప సర్కిల్ పేరు కనుమరుగు అవుతుందని నేను జాతీయ జెండా ఏర్పాటును వ్యతిరేకించి విమర్శించాను. ఇందుకు సానుకూలంగా బాగా స్పందించారు. కానీ ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి అనుచరులు మాత్రం జెండా ఏర్పాటు పై సమర్థించుకొంటూ సోషియల్ మీడియాలో ప్రచారం చేశారు. సోమప్ప విగ్రహం పక్కన 100 అడుగుల ఎత్తు భారీ నిర్మాణం తో జాతీయ జెండా ఏర్పాటు చేస్తే ఖచ్చితంగా భవిష్యత్తు లో సోమప్ప సర్కిల్. జెండా సర్కిల్ గా గుర్తింపు పొందడాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఇది చాలా కుట్రపూరిత చర్య. సోమప్ప అందరివాడు కాబట్టి పార్టీల భేదాలను వదిలి జెండాను మరో స్థలం లో పెట్టించే విధంగా చేయండి. సోమప్ప ని గౌరవిస్తూ అధికారం ఉన్న నాగేశ్వరరెడ్డి జెండా ఏర్పాటు విరమించుకొంటే ప్రజలు సంతోషిస్తారు, గౌరవిస్తారు. జెండా ఏర్పాటు పై రానున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో వైసీపీ, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకించాలి మున్సిపల్ కమీషనర్ ను నిలదీయాలి. పార్టీల కందువాల గురించి వృధా విమర్శలు మానుకొని జాతీయ జెండా ఏర్పాటుకు మరో స్థలం ఏర్పాటు చేయించండి. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

## సంజీవ్ నగర్ ప్రాంతం మక్కా మసీద్ కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వినతి ఏపీ మహిళా సమాఖ్య



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 25 ఎమ్మినూరు పట్టణంలో సంజీవి నగర్ సమీపంలో ఉన్న మక్కా మసీద్ దగ్గర లో ఉన్న కాలనీవాసులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రోజున ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వాణి, ఈరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవ్ నగర్ ప్రాంతంలో నీటి కొరత అధికంగా ఉందని గత కొన్ని సంవత్సరాల నుండి ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ కాలనీకి సంబంధించి ఎటువంటి తాగినీటి పైప్ లైన్ లేక బోరు నీళ్లను తాగడం వల్ల అనారోగ్యానికి గురై హాస్పిటల్ పాలవుతున్నారని వారు తెలిపారు. స్పెషల్ గ్రేడ్ వన్ స్థాయి మున్సిపాలిటీ నీటి సమస్య ఉండడం బాధాకరమని, కానీ ఆ కాలనీ ప్రజలుకు ఎటువంటి సదుపాయాలు లేకపోయినా మున్సిపాలిటీ పనులు చెల్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే మున్సిపల్ కమిషనర్ స్పందించి తాత్కాలికంగా ఆ కాలనీకి మూడు రోజులకు ఒకసారి తాగినీటి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి కాలనీ ప్రజలను ఆదుకోవాలని వారు తెలిపారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలతో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య కార్యకర్తలు రాములమ్మ, రమీజా, షబానా, శ్యామలమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



సి బెళగల్ పల్లెవెలుగు జూలై సి బెళగల్ మండలంలోని సంఘాలగ్రామంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి చింతమాను పల్లె ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు ముందుగా జలహారతి చేసిన అనంతరం ఎత్తిపోతల పథకం ద్వారా మోటర్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేశారు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సి.బెళగల్ చింతమానుపల్లె సోములగూడూర్ గ్రామాలలోని 1826 ఎకరాలకు సాగునీటిని అందించనుందిఅన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ సొసైటీ చైర్మన్ చిన్న తిమ్మప్ప పోల్కల్ అమర్నాథ్ ఎంపిటిసి ఈరన్న గౌడ్ టిడిపి కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పాఠశాల చుట్టూ ఉన్న బంకులను తొలగించాలన్న ఆర్డీవో



సి బెలగల్ పల్లె వెలుగు జూలై సి బెలగల్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణం చుట్టూ ఉన్న బంకులను ఇళ్ల స్థావరాలను తొలగించాలని కర్నూల్ ఆర్డీవో సి బెనగల్ తాసిల్దార్ వెంకటలక్ష్మి ఎంపీడీవో రాణమ్మ లకు కర్నూలు ఆర్డీవో సూచించారు పాఠశాల ఆవరణంలో బంకులు ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు విరామ సమయంలో బంకుల్లో ఉన్న తినుబండారాలను తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని మరియు బంకుల్లో అమ్మే సిగరెట్లు బీడీలకు విద్యార్థులు అలవాటు పడే అవకాశం ఉంది అని తెలిపారు పాఠశాల వెనుక భాగములో ఉన్న నివాస స్థావరాలను తొలగించాలని బాధితులకు వేరొక చోట పునరావస్థం కల్పించాలని తెలిపారు

# రైతులు అవగాహన సదస్సు




ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 25 పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె, గార్లదిన్నె గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%జ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శశిధర్ %+ఎ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ాూ% సోమన్న %ఖ% కిరణ్ కుమార్ గ్రామ పెద్దల రైతులు పాల్గొన్నారు.

# చదువుతో జీవితానికి భద్రత



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 25 విద్యార్థులు చదువుకోవడం వలన జ్ఞానం, నైపుణ్యాలు సంపాదించడమే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతారని ఎమ్మిగనూరు శ్రీ మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సి. మల్లికార్జున, యాపిల్ డయాగ్నోస్టిక్ సెంటర్ అధినేత కె. భీరప్ప, ప్రధానోపాధ్యాయులు డి. నాగన్న పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్, యాపిల్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చదువు విద్యార్థుల జీవితంలో స్థిరత్వాన్ని, భద్రతను అందిస్తుందన్నారు. చదువు వలన ఆలోచన విధానం మెరుగుపడుతుందని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లన్న, ప్రమీల, హాస్పిటల్ మేనేజర్ నరసింహులు, గ్రామ పెద్దలు తమ్మయ్య, మార్లపాటి వెంకటేశ్వర్లు, పైరాజ్యం వెంకటరాముడు, సురేష్ చౌదరి, జగదీశ్ చౌదరి, పైరాజ్యం తిక్కయ్య, కడివెళ్ళ హనుమంతు, వడ్డే మధు, ప్రహ్లాద, చెన్నప్ప, కురువ శంకర్ పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్ లు పైరాజ్యం వీరేష్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





శిరివెళ్ళ : పల్లె వెలుగు -మండల కేంద్రంలోని పసుల పేటలో శ్రీ సుబ్రహ్మణ్యశ్వర స్వామి దేవతా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి హిందువు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ పండితులు అయిన కేశవ శర్మ మరియు పవన్ శర్మ ల ఆధ్వర్యంలో హెూమాలు , తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్టించిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలకు అనేక రకాల అభిషేకాలు చేసి పూలమాలలతో అలంకరించారు. ప్రతిష్ట మహెూత్సవానికి భక్తులు భారీగా తరలి రావడంతో ఆ ప్రాంతం మొత్తం కిక్కిరిసిపోయి సుబ్రహ్మణ్యశ్వర స్వామి నామ స్మరణతో మార్మోగిపోయి సందడిగా మారింది. ప్రతిష్టా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన సదుపాయం కల్పించారు. భక్త బృందం సహకారంతో కోలాటం , తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కోలాటం వద్ద ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఎస్ఐ పీరయ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు యామ గురప్ప , పసుల పెద్ద లింగమయ్య , యామ శ్రీనివాసులు , ఉల్లి గురప్ప , పసుల రామకృష్ణ , పసుల నరేంద్ర , యాదవ కులస్తులు , గ్రామ ప్రజలు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని కలిసిన గోరుకొత్తపల్లి మండల యూత్ నాయకులు

భూపాలపల్లి జూలై 25 పల్లె వెలుగు ప్రతినిధి: గోరికొత్తపల్లి మండల నూతన పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సాకపురం దివ్య ను ఉమ్మడి రేగొండ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూపాక అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.నూతన మండలానికి మొట్టమొదటి ఎస్సైగా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రులు మరియుఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారు ఎస్సై దివ్య ని కలిసి అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్య పల్లె యూత్ అధ్యక్షులు బోయిన తిరుపతి, బాలయ్య పల్లి యూత్ అధ్యక్షులు తోట్ల శివకుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొమ్మ కంటి అజయ్ నాయకులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

### భారీగా తరలివచ్చిన భక్తులు

### స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



భూపాలపల్లి జూలై 25 పల్లె వెలుగు ప్రతినిధి: శ్రావణ మాస మొదటి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు చీరే సారే, ఓడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు.

# దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డు కాదని నిరూపిస్తారు :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి జూలై 25 పల్లె వెలుగు ప్రతినిధి:** దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ,నైపుణ్యాలు ఉంటాయని,అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్ 2025 ను సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, పథకాల ద్వారా వారి ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని అన్నారు. మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. దివ్యాంగ్ గులల్లోని సృజనాత్మకత ను వెలికి తీయడానికి ఇదొక మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగుల పథకాలు ప్రతి మారుమూల గ్రామ స్థాయికి చేర్చాలని, దివ్యాంగులను గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా అవకాశాలు కల్పిస్తే వైకల్యం తమ ప్రతిభకు అడ్డు కాదని నిరూపిస్తారని తెలిపారు.అధికారులు దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి, వారి నైపుణ్యాలను మెరుగుపరచే దిశగా దృష్టి పెట్టాలని సూచించారు.దివ్యాంగుల సంక్షేమం సంక్షేమ శాఖ బాధ్యతని, సంక్షేమం, సౌకర్యాలు కల్పనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. దివ్యాంగులకు పాఠశాలల్లో విద్యాభ్యాసం, వృత్తి నైపుణ్యం, భవిత కేంద్రాలు నిర్వహణ, వారికి అవసరమైన పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. నేను మీకు అభయం ఇస్తున్నాను దివ్యాంగులకు వర్తించే అన్ని పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అన్ని వర్గాల సమన్వయంతో అభివృద్ధి లో దివ్యాంగులను భాగస్వాములను చేస్తూ చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బుద్ధిమాంద్యంతో బాధపడే దివ్యాంగుల సాధికారత కోసం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసేబులిటీస్ సంస్థ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా 18 ఎన్జీవోల స్టాళ్లు ఏర్పాటు చేయగా, వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఉద్యోగ మేళా కోసం స్టాల్ ఏర్పాటు చేసింది. అలీం కో,బజినెస్ట్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు పరిశీలించి దివ్యాంగులతో ప్రత్యేకంగా ముఖాముఖీ మాట్లాడారు. అన్ని స్టాళ్లను సందర్శించి, దివ్యాంగులు వేసిన పెయింటింగ్ కొనుగోలు చేసి నగదు చెల్లించి అభినందించారు. ఈ సందర్భంగా..దివ్యాంగులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో 600 కంటే ఎక్కువ దివ్యాంగులు, 300 ఐఈఆర్పీఎస్ ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.డైరెక్టర్ డా. బి.వి. రామ్ కుమార్ దివ్యాంగులకు సౌకర్యాల కల్పన, అవసరమైన సేవల సమన్వయం కోసం ఆయన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఈఓ రాజేందర్, వాసవి క్లబ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# మట్టిపాట పోస్టర్ ఆవిష్కరణ

## మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి



**భూపాలపల్లి జూలై 25 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండలం లోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వర్ధమాన గేయ రచయిత దాసరావు నరేష్ రచించిన మట్టిపాట పోస్టర్ ను చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ.. అమ్మ తనం ఎంత విలువైనదో మట్టి పరిమళం కూడా అంతే విలువైనదని చెప్పడం జరిగింది.అదేవిధంగా అమ్మ నవమాసాలుకడుపులో మోసే మనిషిని జీవితాంతం కాపాడేది మట్టి తల్లి అని పేర్కొన్నారు.నేటి సమాజంలో నేల తల్లికి లేని సొంతం మనుషులలో నేడు పేరుగిపోయిందని మట్టూ ఉన్న సహజ వనరులను కాపాడుకోవాలని ప్రకృతి మన దైవమని పేర్కొన్నారు.అదే విధంగా ఈ పాటను రచించిన దాసరావు నరేష్ ను పాట లో నటించిన జన్నే యుగేందర్, పాట పాడిన జూపాక శివను, సంగీతం కిట్టు కిస్ ను పాటలో పాల్గొన్న బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, ఫర్టిలైజర్ మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ నాయకులు పుల్ల సతీష్ శనిగరపు మొగిలి కటుకూరి మొగిలి, గోల్కొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ జూలై /25/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులు సంక్షేమ పథకాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో మండలానికి మంజూరైన నూతన రేషన్ కార్డులను సుమారు 30 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో పాటు రోడ్డు విద్యుత్ తదితర సమస్యలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు నేడు కాంగ్రెస్ హయాంలో దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ శివకృష్ణ ఎంపీడీవో మహేశ్వర రావు మండల పార్టీ అధ్యక్షులు మాణిక్.రావు పటేల్. పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి మాజీ ఎంపీటీసి పండరినాథ్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పటేల్ సంజు పటేల్ మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి విట్టల్ రావు నారాయణ జాదవులు రమాపాల్గొన్నారు అనంతరం ఎస్సై గ్రామంలో గ్రామ స్వరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళ కుట్టుమిషన్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు సక్రు నాయక్ తండాల్లో ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశ బిల్లు పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి..



# ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు వైద్యసేవలపై నమ్మకం కలిగించాలి





## కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**భూపాలపల్లి జూలై 25 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం చిట్యాల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్ లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను పరిశీలించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు వైద్యసేవలపై నమ్మకం కలిగించాలని వివరించారు.ఆసుపత్రి చాలా బాగుందని, రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓ.పి.సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాధికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పరి శు భ్రత, సదుపాయాలు, వైద్య సేవలు మెరుగుగా ఉన్నాయని, ఎందుకు వైద్య సేవలకు ప్రజలు రావడం లేదని అన్నారు. అయితే ఇంకా మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రసూతి, చిన్న పిల్లల వైద్యులు నియామకం కొరకు చర్యలు తీసుకుంటామని, మీ మిత్రులు కానీ మీకు తెలిసిన వైద్యులు ఉంటే నియామకానికి చర్యలు తీసుకుంటామని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, డా శ్రీకాంత్, తహసీల్దార్ ఇమామ్ బాషా తదితరులు. పాల్గొన్నారు.

# కుక్కల నిర్వాహకుల కోసం వెటర్నరీ ఫస్ట్ ఎయిడ్ కోర్సు

**జూలై 25 పల్లె వెలుగు దినపత్రిక** మేడ్చల్ జిల్లాలోని గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ నెల 23 - 24 జూలై 2025 తేదీలలో లౌ28- స్పెషల్ కంపోజిట్ గ్రూప్ క్యాంపస్, హైదరాబాద్ వారి మరియు వెటర్నరీ మెడిసిన్ లెర్నింగ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది అని తెలిపారు యొక్క వెటర్నరీ మొబైల్ లెర్నింగ్ సెంటర్ వారి మొదటి ప్రత్యేక ప్రయత్నంగా, జూలై 23 మరియు 24 తేదీలలో హైదరాబాద్ లోని 28-%జా+, చీ+% క్యాంపస్ లో "కుక్కల నిర్వాహకుల కోసం వెటర్నరీ ఫస్ట్ ఎయిడ్ కోర్సు" పేరుతో రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం మిలిటరీ వర్కింగ్ డాగ్స్ (%వీజెుం%) కి సంబంధించిన అత్యవసర వెటర్నరీ పరిస్థితులను సమర్థంగా నిర్వహించగలిగే నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని కల్నల్ సుభాష్ మహాపాత్ర మరియు టీమ్ కమాండర్ (%ఖ%-9) మేజర్ %హదీ% రామరాజు సాగి గార్లు ప్రారంభించారు. ఈ కోర్సును మేజర్ (డా.) అవిన్ అరోరా (రిటైర్డ్), అనుభవజ్ఞుడైన %=ఙజ% అధికారి, మరియు %ఎమీజ% నిపుణులు డా. చంద్రశేఖర్ మరియు డా. చంద్ బాషా గారి నేతృత్వంలో నిర్వహించారు.

**శిక్షణలో ముఖ్యాంశాలు:** ఫస్ట్ ఎయిడ్ మరియు గాయాల నిర్వహణ కోర్సు: ఇది కుక్కలకు గాయమైనప్పుడు, రక్తస్రావం, కండరాల గాయాలు, ఎముకలు విరిగినప్పుడు, గాయం సోకకుండా ఉండే విధంగా శుభ్రపరచే విధానం, డ్రెస్సింగ్ వేసే తతంగాలు, ప్రాథమిక చికిత్సలు ఎలా ఇవ్వాలి అనే విషయాలపై ఆసక్తికరమైన ప్రాక్టికల్ శిక్షణ అందించబడింది. కుక్కల %ఙా=%, వేడిమి పీడనము (%ఎమ్ఫ్ఠీశీఙ%), పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల నిర్వహణ గన్షాట్ గాయాల చికిత్స, భంగాలు, మరియు బ్యాండేజింగ్, ఫిట్స్ (%ఎజజ్ఙఖీఙం%) నిర్వహణ, అదనిలో డీహైడ్రేషన్ చికిత్సలు టియర్ గ్యాస్ ప్రభావం సమయంలో ప్రాథమిక చికిత్స,

**టిక్ చికిత్స మరియు కెనెల్ బయోసెక్యూరిటీ నిర్వహణ**

ఈ శిక్షణ కార్యక్రమం ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్లు, ఇంటరాక్టివ్ %ఇదా% సెషన్లు, మరియు కేస్ బేస్డ్ డిస్కషన్లు ద్వారా ఇంకా ఆకర్షణీయంగా సాగింది. పాల్గొన్న కుక్కల నిర్వాహకులు తమ ప్రశ్నలకు ప్రత్యక్ష సమాధానాలు పొందే అవకాశం పొందారు. మరియు %జుచీ=×-+ను% ఈ శిక్షణ ద్వారా దేశవ్యాప్తంగా వెటర్నరీ అత్యవసర సేవల సామర్థ్యాన్ని పెంపొందించడంలో మరియు దేశ భద్రతా కార్యకలాపాల్లో పాల్గొనే డాగ్ హ్యాండ్లర్ బృందాల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో తమ కట్టుబాటును మరోసారి నిరూపించుకున్నాయి, అని తెలిపారుకుక్కల నిర్వాహకుల కోసం వెటర్నరీ ఫస్ట్ ఎయిడ్ కోర్సులు మేడ్చల్ జిల్లాలోని %జుచీ=×% గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ నెల 23 - 24 జూలై 2025 తేదీలలో లౌ28- స్పెషల్ కంపోజిట్ గ్రూప్ (%జా+), చీ+% క్యాంపస్, హైదరాబాద్ వారి మరియు వెటర్నరీ మెడిసిన్ లెర్నింగ్ సెంటర్ (%ఎమీజ), జుచీ=×-+ను% వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది అని తెలిపారు యొక్క వెటర్నరీ మొబైల్ లెర్నింగ్ సెంటర్ (%ఎమీజ%) వారి మొదటి ప్రత్యేక ప్రయత్నంగా, జూలై 23 మరియు 24 తేదీలలో హైదరాబాద్ లోని 28-%జా+, చీ+% క్యాంపస్ లో "కుక్కల నిర్వాహకుల కోసం వెటర్నరీ ఫస్ట్ ఎయిడ్ కోర్సు" పేరుతో రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం మిలిటరీ వర్కింగ్ డాగ్స్ (%వీజెుం%) కి సంబంధించిన అత్యవసర వెటర్నరీ పరిస్థితులను సమర్థంగా నిర్వహించగలిగే నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని కల్నల్ సుభాష్ మహాపాత్ర మరియు టీమ్ కమాండర్ (%ఖ%-9) మేజర్ %హదీ% రామరాజు సాగి గార్లు ప్రారంభించారు. ఈ కోర్సును మేజర్ (డా.) అవిన్ అరోరా (రిటైర్డ్), అనుభవజ్ఞుడైన %=ఙజ% అధికారి, మరియు %ఎమీజ% నిపుణులు డా. చంద్రశేఖర్ మరియు డా. చంద్ బాషా గారి నేతృత్వంలో నిర్వహించారు.

**శిక్షణలో ముఖ్యాంశాలు:** ఫస్ట్ ఎయిడ్ మరియు గాయాల నిర్వహణ కోర్సు: ఇది కుక్కలకు గాయమైనప్పుడు, రక్తస్రావం, కండరాల గాయాలు, ఎముకలు విరిగినప్పుడు, గాయం సోకకుండా ఉండే విధంగా శుభ్రపరచే విధానం, డ్రెస్సింగ్ వేసే తతంగాలు, ప్రాథమిక చికిత్సలు ఎలా ఇవ్వాలి అనే విషయాలపై ఆసక్తికరమైన ప్రాక్టికల్ శిక్షణ అందించబడింది.కుక్కల %ఙా=%, వేడిమి పీడనము (%ఎమ్ఫ్ఠీశీఙ%), పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల నిర్వహణగన్షాట్ గాయాల చికిత్స, భంగాలు, మరియు బ్యాండేజింగ్,ఫిట్స్ (%ఎజజ్ఙఖీఙం%) నిర్వహణ, అదనిలో డీహైడ్రేషన్ చికిత్సలు

**టియర్ గ్యాస్ ప్రభావం సమయంలో ప్రాథమిక చికిత్స, టిక్ చికిత్స మరియు కెనెల్ బయోసెక్యూరిటీ నిర్వహణ**

ఈ శిక్షణ కార్యక్రమం ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్లు, ఇంటరాక్టివ్ %ఇదా% సెషన్లు, మరియు కేస్ బేస్డ్ డిస్కషన్లు ద్వారా ఇంకా ఆకర్షణీయంగా సాగింది. పాల్గొన్న కుక్కల నిర్వాహకులు తమ ప్రశ్నలకు ప్రత్యక్ష సమాధానాలు పొందే అవకాశం పొందారు.మరియు %జుచీ=×-+ను% ఈ శిక్షణ ద్వారా దేశవ్యాప్తంగా వెటర్నరీ అత్యవసర సేవల సామర్థ్యాన్ని పెంపొందించడంలో మరియు దేశ భద్రతా కార్యకలాపాల్లో పాల్గొనే డాగ్ హ్యాండ్లర్ బృందాల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో తమకట్టుబాటునునిర్వాహకుల కోసం వెటర్నరీ ఫస్ట్ ఎయిడ్ కోర్సులు మేడ్చల్ జిల్లాలోని %జుచీ=×% గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ నెల 23 - 24 జూలై 2025 తేదీలలో లౌ28- స్పెషల్ కంపోజిట్ గ్రూప్ (%జా+), చీ+% క్యాంపస్, హైదరాబాద్ వారిమరియు వెటర్నరీ మెడిసిన్ లెర్నింగ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది అని తెలిపారు




# సిపిఐ మండల కార్యదర్శిగా ఎం లక్ష్మణ్

**నారాయణఖేడ్ జూలై/25/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ మండల మహాసభ శుక్రవారం నాడు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పాటుపడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. మండలాల మహాసభ మరియు డివిజన్ మహాసభ అనంతరం జిల్లా మహాసభ నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల సహాయ కార్యదర్శిగా ప్రేమ్ కుమార్, కమిటీ సభ్యులుగా శ్రీమాన్ తుకారం రెడ్డి, అరవింద్,ఆకాష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పూస్పల అశోక్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి





**ఆమనగల్ జులై25 పల్లె వెలుగు దినపత్రిక** భారతీయ జనతా పార్టీ ఆమనగల్ మున్సిపాలిటీ, ఆమనగల్ రూరల్ మండలం, అధ్యక్షులు అధ్యక్షతన కర్నాటి వికన్ రెడ్డి ఎర్రవోలు శ్రీనివాస్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ రోజు రంగారెడ్డి జిల్లా, ఆమనగల్ మున్సిపాలిటీ, ఆమనగల్ రూరల్ మండలం నిర్వహించిన "స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల" లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి.

గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోంది బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ కౌన్సిలర్స్, వార్డు సభ్యుల, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నుండి, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి కైవసం చేసుకోవాలి ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నర్సింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీశైలం యాదవ్, కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, జిల్లా బిసి మోర్చా నాయకుడు విష్ణు చారి, మేడిగడ్డ మాజీ సర్పంచ్ అమర్ సింగ్, మాజీ ఎంపీటీసీ సింగంపల్లి శ్రీను, జిల్లా కౌన్సిల్ మెంబర్ సింగం శీను, బిజెపి సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి, జాంతుక జనయ్య, లండన్ చంద్రయ్య, శ్రీనివాసు, లక్ష్మణ్ రావు, ముక్తాల వెంకటయ్య, సక్రు నాయక్, నందు రాథోడ్, జయరాం, నరేందర్ రాథోడ్, ప్రవీణ్ రెడ్డి సాయి బాబా, అశోక్ యాదవ్, వడ్డే రాజు, చెక్కల సాయి, వరికుప్పల శ్రీను, పకిర నాయక్, మహేష్, కొమురయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రి తారక రామారావు పర్యటన పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై 25** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు భూపాలపల్లి నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా ఈ రోజు మొగుళ్ళపల్లి మండలం, ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్ కీ.శే కొడారి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, అనంతరం మొగుళ్ళపల్లి లక్ష్మి సాయి గార్డెన్స్ నందు మండల ముఖ్య నాయకులతో కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు అలాగే ముఖ్య కార్యకర్తల సమీకరణ పై సమీక్షా నిర్వహించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన

## వచ్చే వారం జర్నలిస్ట్‌లకు కొత్త అక్రిడిటేషన్లు

జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్ట్‌లకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు. గురువారం ఖమ్మం జిల్లా వైరాలో టీయూడబ్ల్యూ జే (ఐజేయూ) నాల్గో జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డులు: మంత్రి పొంగులేటి** వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు....

## స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల - బల్మూర్ మండలం



**నాగర్ కర్నూల్ జూలై 25, పల్లె వెలుగు దినపత్రిక**బల్మూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల బిజెపి మండల అధ్యక్షులు బాలస్వామి యాదవ్ గారు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ లికార్యక్రమానికి ఎన్నికల ఇన్చార్జి వెంకట్ శెట్టి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు గారు రైల్వే బోర్డు నెంబర్ మాజీ జెడ్పిటిసి ఆంబోతు ధర్మనాయక్ గారు మాజీ అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ గారు జనరల్ సెక్రెటరీ సైదులు యాదవ్ గారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు మడియ రాధమ్మ సీనియర్ నాయకులు వెంకటయ్య గారు పటేల్ బాలయ్య గారు మాజీ సర్పంచ్ జానకి రాములు గారు సీనియర్ నాయకులు ఉప్పర్ రాములు గారు సీతారాం రెడ్డి సీనియర్ నాయకులు. డి సైదుల్ గారు. మండల ఉపాధ్యక్షులు మల్లయ్య గారు మాదుగుల శివాజీ గారు కోశాధికారి రామాచారి గారు బల్మూర్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ ముదిరాజ్ మండల బిజెపి పదదికారులు, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యశాలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, వ్యూహాలపై చర్చించబడింది. బిజెపి పార్టీ అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తుందని సమావేశంలో తెలియజేయబడింది.



## కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ జులై /25/ పల్లె వెలుగు** నగల్ గిద్ద మండల ఎస్గి గ్రామంలో గ్రామ స్వరాజ్యం సంస్థ కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా శుక్రవారం రోజు ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ** కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం వలన అనేక పేద మధ్యతరగతి మహిళాలకు ఇదో గొప్ప సువర్ణ అవకాశమని ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మహిళలకు సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు కూడా అందిస్తున్నామని ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం ప్రారంభం నుంచి నేటి వరకు 200 కోట్ల మహిళలు ప్రయాణించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో విట్టల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్,అంజి రెడ్డి %జూఖఎం% వైస్ చైర్మన్,రహీమ్,గుండె రావు పాటిల్, అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్, నారాయణజాదవ్,మహిళలు పాల్గొన్నారు



## మహేశ్వరం నియోజకవర్గ పర్యటన లో తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు గారు... ఘన స్వాగతం పలికిన శ్రీరాములు అందెల

### స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటాం - ఎన్.రామచందర్ రావు



**మహేశ్వరం జులై25 పల్లె వెలుగు దినపత్రిక** తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావులి గారు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు గారు ఈరోజు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారితో కలిసి తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు గారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో ఎన్.రామచందర్ రావు గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి గారు నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు గారు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 20000 ఆర్థిక సాయం



**కడ్తాల్ జూలై 25 పల్లె వెలుగు దినపత్రిక** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున నాలుగు కుటుంబాలకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముందుగా మైసిగండి గ్రామపంచాయతికి చెందిన ఇస్లావత్ శేషు, జటావత్ చందన్ కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సం అందించారు. అనంతరం సరికొండ గ్రామ పంచాయతీకి చెందిన నీలాల యాదయ్య బోయిన గుట్ట తండా కు చెందిన హున్ని కుటుంబాలను పరామర్శించి ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ నరసింహ గౌడ్ మాజీ ఎంపిటిసి సక్రి మాజీ పిఎసిఎస్ చైర్మన్ యాదయ్య నాయకులు జంగయ్య గోపాల్ శంకరయ్య వెంకటయ్య ప్రవీణ్ కుమార్ మల్లేష్ రాజశేఖర్ జైపాల్ పత్తి రవి శ్రీను గోపి అంజి ఈశ్వర్ భాస్కర్ శంకర్ లాలు గోపాల్ సుబ్బు దర్గయ్య సాబీర్ నరసింహ నాయకులు పాల్గొన్నారు



## అజిలాపూర్ యు పి ఎస్ స్కూల్లో హిందీ ఇంగ్లీష్ సోషల్ సబ్జెక్టులకు టీచర్లను నియమించాలి






**వెల్దండ జూలై 25 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండల పరిధిలో ఉప్పల గట్టు తండా, రావి చెట్టు బాయి తండా , పోచమ్మ గడ్డ తండా స్కూళ్లకు పెయింటింగ్ వేయించాలి ఈరోజు ఆధ్వర్యంలో సమస్యలు తెలుసుకోవడానికి వెల్దండ మండలం అజిలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల, ఉప్పలగట్టు రావి చెట్టు బాయి తండా పోచమ్మ గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ అజిలాపూర్ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7,8 తరగతులకు క్లాసులు చెప్పడానికి హిందీ ఇంగ్లీష్ సోషల్ టీచర్లు లేరని, గారు స్పందించి విద్యార్థులకు సరిపడా సబ్జెక్టులకు సంబంధించి టీచర్లను నియమించాలని అన్నారు. అదేవిధంగా ఉప్పల గట్టు తండా రావి చెట్టు బాయి తండా, పోచమ్మ గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలకు పెయింటింగ్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రామ్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

శనివారం 26 -7-2025

# నాటుసారా రహిత జిల్లాగా వైఎస్సార్ కడప



**ప్రకటించిన జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**

వైయస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో జూలై 25 :పల్లె వెలుగు వైయస్సార్ కడప జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని బిసి హాలులో.. జిల్లా ప్రొహిబిషన్ %౭% ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో... నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశారన్నారు.జిల్లాలో నాటు సారా తయారీ పూర్తిగా నిర్మూలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు ఆమె అభినందనలు తెలియజేశారు.నాటు సారా రహిత జిల్లాగా మారడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా నాటుసారా తయారీ, అమ్మకాలు గానీ, ఎటువంటి కేసులు గానీ నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు.జిల్లాలో సారా వృత్తిలో ఉన్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ.జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36 మంది ఐడి లిక్కర్ తయారీ దారులను.. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి.. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించిన సంబందిత రాయితీలను, పథకాలను అందించి ఆ10 గ్రామాల్లో నాటు సారాను నిర్మూలించామన్నారు.అలాగే జిల్లాలో 18 గంజాయి కేసుల్లో 62 మంది అరెస్టు చేసి 29 కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. అలాగే వారికి సంబంధించిన 17 వెహికల్స్ సీజ్ చేశామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంతరం నాటు సారా రహిత జిల్లా పోస్టర్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఓ శంషుద్దీన్, సోషల్ సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,పోలీస్,అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలి

**ప్రభుత్వ పాఠశాలల నిర్లక్ష్యంలో వహిస్తున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలు**

**కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు తొత్తులుగా మారిన కడప ప్రొద్దుటూరు ఎంఈఓలు**

**పిడియస్ యు ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి కార్యాలయం ఎదుట ఆందోళన**




కడప ఇంచార్జ్ జూలై 24 పల్లె వెలుగు కడప ప్రొద్దుటూరు ఎంఈఓలైన గంగిరెడ్డి,సావిత్రిలు అత్యంత అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శ్యామల్ వారికే వత్తాసు పలుకుతున్నారని,ఆర్జేడి వైఖరిని నిరసిస్తూ ఎంఈఓలను సస్పెండ్ చేయాలని కోరుతూ పిడిఎస్ యు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కడప నగరంలోని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ లేకుండా కార్పొరేట్,ప్రైవేట్ ప్లే స్కూల్స్ అనధికారికంగా అనుమతులు లేకపోయినప్పటికీ అనుమతులు ఇచ్చారని ఇందుకోసం ప్రతి నెల కడప,ప్రొద్దుటూరు ఎంఈఓలు గంగిరెడ్డి,సావిత్రిలు కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దగ్గర నుండి మామూలు తీసుకుంటున్నారన్నారని ఆరోపించారు. కొత్త పాఠశాలల అనుమతుల విషయంలో లక్షలాది రూపాయలు తీసుకొని కనీస వసతులు లేకుండా అనుమతులు ఇచ్చారని ఇందులో స్వయానా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ శ్యామల్ కూడా భాగముందన్నారు.కడప ప్రొద్దుటూరు ఎంఈఓల వ్యవహారం పైన గత నెలలో ఉపాధ్యాయుల బదిలీలల్లో లక్షలాది రూపాయలు డబ్బులు తీసుకున్నారని స్వయాన కడప జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ ఆరోపణలతో నోటీసులు ఇచ్చినప్పటికీ జవాబు ఇవ్వకుండా ఉండడంతో ఆర్టికల్ ఆఫ్ చార్జీస్ ను జారీ చేశారని, ఇంతవరకు పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శ్యామల్ స్పందించడం వేనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అందుకే కడప ప్రొద్దుటూరు ఎంఈఓల అవినీతి అక్రమాల ప్రతి ఒక్క విషయంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ కూడా భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లను సస్పెండ్ చేయాలని వారికి మద్దతు పలుకుతున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ ను క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకులు కార్తీక్, పిడియస్ యు నగర నాయకులు రమణ,వెంకటేష్, సురేష్, శ్రీనివాసులు రెడ్డి, అక్రమ్,శివ,సుభాన్ భాష,ప్రసాద్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతు యమ్.ద్వారకానాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రములో సిబ్బందికి రెండో రోజు శిక్షణా కార్యక్రమం



**సహజ సిద్ధ పద్ధతులను అనురించే విధంగా సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలి.ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి మరియు డీపీఎం యస్.వి.ప్రవీణ్ కుమార్**

ముద్దనూరు జూలై 24 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె రెవెన్యూ గ్రామంలో పకృతి వ్యవసాయ అభ్యుదయ రైతు మునగల ద్వారాకనాథ్ రెడ్డి గారి పొలంలో సహజ సిద్ధ పద్ధతులను అనుసరించే విధానాలను క్షేత్ర స్థాయి సిబ్బందికి ప్రయోగాత్మకముగా క్షేత్ర సందర్శన ద్వారా చూపించి నట్లు ఏడీ ఏ కె.రామ మోహన్ రెడ్డి గారు మరియు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీపీఎం యస్.వి. ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ సహజ సిద్ధ పద్ధతులను అనుసరించే విధానాలను సిబ్బందికి వివరించారు.రాబోయే రోజుల్లో ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అంటే సహజ సిద్ధ పద్ధతుల ద్వారా పండించే ఉత్పత్తులను తినాలి అని అన్నారు.ప్రతి రైతు సహజ సిద్ధ పద్ధతుల వైపు మొగ్గు చూపేలా వారికి క్షేత్ర స్థాయి సిబ్బంది అవగాహన కల్పించాలి అన్నారు.తదుపరి మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు ద్వారాకనాథ్ రెడ్డి గారి పొలంలో ప్రయోగాత్మకముగా అమలు చేసే విధానాలను,తయారు చేసిన కాషాయాలను ,వాడుకునే విధానమును సిబ్బందికి క్షేత్ర స్థాయిలో ప్రయోగాత్మకముగా తెలుసుకున్నారు.విత్తనం వేసే ముందు బీజామృతం ద్వారా శుద్ధి చేసే పద్ధతిని వివరించారు. అలాగే విత్తనం వేయుటకు ముందుగా విత్తన గుళికలను తయారు చేసి వర్షధార పొడి భూముల్లో విత్తుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. సహజ సిద్ధ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధముగా సిబ్బంది శిక్షణలో మెళకువలు నేర్చుకొని రైతులకు ఉపయోగపడాలి అన్నారు.సహజ సిద్ధ పద్ధతులను అనుసరించే రైతులకు కావాల్సిన కషాయాలను అభ్యుదయ రైతు యమ్.ద్వారకా నాథ్ రెడ్డి స్వతహాగా తయారు చేసి తక్కువ ధరకె విక్రయిస్తారు అని కావాల్సిన రైతులు ఆ రైతు ను సంప్రదించి కొనుగోలు చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నాగ సుబ్బారాయుడు గారు మాట్లాడుతూ కషాయాలు గురించి,బీజా మృతం,ద్రవ జీవామృతం ,ఘన జీవామృతం తయారు చేసే విధానం,ఉపయోగ పడే విధనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది నూజహత్,ఐ. వి.రమణయ్య,రామ సుధ ,ముని భూపాలుడు, మరియు వ్యవసాయ,ఉద్యాన సిబ్బంది,ఆత్మ సిబ్బంది,అభ్యుదయ రైతులు రమణా రెడ్డి,లక్ష్మీ నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

మంత్రాలయం : - నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో ఉన్న బిసి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన సబ్ కలెక్టర్ భరద్వాజ్ ని, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి మాధవరం రాఘవేంద్ర రెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ మాట్లాడుతూ స్థానిక హాస్టల్ లో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. ఆ సమస్యలపై అనేకసార్లు విన్నవించిన ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని తెలిపారు. బీసీ హాస్టల్ లో త్రాగునీటి సమస్య అధికంగా ఉందని సరైన మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి అన్నారు. సబ్ కలెక్టర్ స్పందించి విద్యార్థులకు మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేసి సరైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీఎమ్ లు



భూపాలపల్లి జూలై 25 పల్లె వెలుగు ప్రతినిధి: జిల్లాకు నూతనంగా బదిలీ పై వచ్చిన ముగ్గురు ఏపిఎమ్ లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఐడిఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాకు నూతనంగా వచ్చిన ఏ పి ఎమ్ లను కౌన్సిలింగ్ నిర్వహించి వివిధ మండలాలకు కేటాయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల అమలుకు ప్రతి ఏపీయం కృషి చేయాలన్నారు. శాఖ పరంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకులంగా సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.పారదర్శకంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలని, ప్రజలతో సమన్వయం పెంపొందించుకోవాలన్నారు.ప్రేమ్ రాజ్ - రేగొండ పద్మ - భూపాలపల్లి రాజన్న - మహాదేవ్ పూర్ మండలాలను కేటాయించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీలో బిజెపి జెండా రెపరెపలాడాలేతల్లోజు ఆచారి





కల్వకుర్తి జూలై 25 పల్లె వెలుగు దినపత్రిక బిజెపి తెలంగాణా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్లో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆచారి గారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కల్వకుర్తి మున్సిపాలిటీలో బిజెపి జెండా రెపరెపలాడాలని దానికోసం కార్యకర్తలు నాయకులు నిరంతరంగా పనిచేయాలని గెలుపు దక్కేవరకు విశ్రమించొద్దని నాకోసం పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత నాపై ఉందని ఇకనుంచి ప్రతివారం సమీక్ష నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయడంకా మోగించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణం విద్యానగర్ వాసి రిటైర్డ్ ఎంప్లాయ్ ఆర్ కాళిదాస చారి బిజెపి పార్టీలో చేరారు ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్చార్జిలు బండెల రామచంద్రరెడ్డి,సూర్య కృష్ణ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నిరుకంటి రాఘవేంద్ర గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేద్ల శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బ్యాంగి వివేకానంద, మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ గుండోజు గంగాధర్, సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బోడ నరసింహ, పెద్దారి విజయ్ కుడుముల రాంరెడ్డి, చందు ముదిరాజ్, తగుళ్ల వెంకటేష్, నరేష్ గౌడ్,కిరణ్ కుమార్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు పానుగంటి శివకుమార్,యువజన మోర్చా అధ్యక్షులు సంపతి శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,అభిగౌడ్, జనరల్ సెక్రటరీలు నాపశివ, పెద్దారి పర్వతాలు, భూత్ అధ్యక్షులు, రాజు సాగర్, దేవర్ల అంజి, వాకిటి శ్రీకాంత్,శశి గౌడ్, కూన ప్రవీణ్,రాజశేఖర్,మరాఠీ శ్రీశైలం, వెంకటేష్ చారి,అఖిల్,వెంకటేష్, రమేష్ యాదవ్, నాయకులు పురం మహేశ్వర్ రెడ్డి,రమేష్ యాదవ్,బూర్గుల వెంకటేష్, అరవింద్ రెడ్డి,బూర్గుల ఆంజనేయులు, సుమంత్ గౌడ్, గోపి సాగర్, మాకం శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

**ప్రభుత్వ కళాశాలకు గ్రీన్ బోర్డులు, కుర్చీలు పంపిణీ**

**వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్**

పల్లె వెలుగు న్యూస్ తలకొండపల్లి ప్రభుత్వ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థుల ట్రెంతు ను పెంచి, బలోపేతం చేయాలనే ముఖ్య ఉద్దేశంతోనే అని వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ కు ఈ విషయాన్ని నవతెలంగాణ రిపోర్టర్ కాలే శేఖర్ ద్వారా తెలుసుకున్న తక్షణమే స్పందించి వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ తన వంతుగా రూ,15000వేల రూపాయలతో సొంత నిధులతో ప్రభుత్వ కళాశాలకు కావలసిన గ్రీన్ బోర్డులు 2, కుర్చీలు 10 ప్రభుత్వ కళాశాలకు అందజేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ ను ఘనంగా శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వాలీబాల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల రూపురేఖలు మారాయని, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చక్కటి భవనాలు, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకోవడమే మీ అదృష్టం అని విద్యార్థులకు తెలిపారు. ఇతర వస్తువులు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వ కళాశాలకు దక్కిందన్నారు. ప్రభుత్వం కళాశాలలో చక్కటి వసతులు కల్పించడంతోపాటు సుశిక్షితులైన అధ్యాపకులచే బోధన చేపట్టడం మూలంగా కార్పొరేట్‌కు ధీటైన ఫలితాలు వస్తున్నాయని ఆశ బావ వ్యక్తం చేయడం జరిగింది. ఉపాధ్యాయులు చెప్పిన సబ్జెక్టులు గాని బోధిస్తున్నప్పుడు విద్యార్థులు చక్కగా చెప్పింది విని మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు.ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన చదువుతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉన్నాయి. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు.విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రణాళికయుతంగా ఆలోచించి ఆచరించాలన్నారు. ఏకాగ్రతతో చదివితే మరింత ముందుకు వెళ్లగలరని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు సామాగ్రులు కావాలని తెలుపడంతో వెంటనే తక్షణమే స్పందించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ కాలే శేఖర్, అడ్మిషన్ డ్రైవ్ ఇంచార్జ్ లైబ్రేరియన్ జి. షణ్ముఖరెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, కృష్ణ కాంత్, యాదయ్య,విజయ్ కుమార్, సంతోష్ కుమార్, వెంకన్న, పరమేష్, శ్రీనివాస్, గార్గేయ, పద్మ, శ్రీ సాయి రణిషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాటుసారా రహిత జిల్లాగా వైఎస్సార్ కడప



## ప్రకటించిన జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**వైయస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో జులై 25 పల్లె వెలుగు** వైయస్సార్ కడప జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని బిసి హాలులో.. జిల్లా ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో... నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశారన్నారు.జిల్లాలో నాటు సారా తయారీ పూర్తిగా నిర్మూలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు ఆమె అభినందనలు తెలియజేశారు.నాటు సారా రహిత జిల్లాగా మారడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా నాటుసారా తయారీ, అమ్మకాలు గానీ, ఎటువంటి కేసులు గానీ నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు.జిల్లాలో సారా వృత్తిలో ఉన్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ.జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36 మంది ఐడి లిక్కర్ తయారీ దారులను.. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి.. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించిన సంబందిత రాయితీలను, పథకాలను అందించి ఆ10 గ్రామాల్లో నాటు సారాను నిర్మూలించామన్నారు.అలాగే జిల్లాలో 18 గంజాయి కేసుల్లో 62 మంది అరెస్టు చేసి 29 కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. అలాగే వారికి సంబంధించిన 17 వెహికల్స్ సీజ్ చేశామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంతరం నాటు సారా రహిత జిల్లా పోస్టర్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఓ శంషూద్దీన్, సోషల్ సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,పోలీస్,అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి

## కడప జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు జేష్టాది భాస్కర్



**ప్రొద్దుటూరు జులై 24 పల్లె వెలుగు** మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు (జి. చెన్నయ్య వర్గం) మంచా నాగమల్లేశ్వరి పుట్టినరోజు వేడుకలు విశాఖపట్నంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయని మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ పుట్టినరోజు వేడుకలకు రాష్ట్రం నలుమూలల ఉన్న మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు ఆమె జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మాల మహానాడులో ఆమె ఉన్నత పదవులు పొందాలని జాతి గౌరవం కోసం పోరాడాలని, ఆమె నిండు నూరేళ్ల వర్ధిల్లాలని, సుఖ సంతోషాల జీవితాలతో గడపాలని, ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ తోటి పౌలు, ఒంగోలు జిల్లా అధ్యక్షులు మంచ సాయి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**వేంపల్లి జులై 24 పల్లె వెలుగు** ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి రెడ్డిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మూలంరెడ్డి. ధ్రువకుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పలు సమస్యలపై వైఎస్ షర్మిలారెడ్డి తో నియోజకవర్గ ఇన్చార్జ్ ద్రవ కుమార్ రెడ్డి చర్చించారు. ముఖ్యంగా పులివెందుల మెడికల్ కాలేజీ, వేంపల్లిలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులతో పాటు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆమె పలు సూచనలు చేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేక ద్వారా నియోజకవర్గ సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలి

## ప్రభుత్వ పాఠశాలల నిర్లక్ష్యంలో వహిస్తున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు తొత్తులుగా మారిన కడప ప్రొద్దుటూరు ఎంఈఓలు పిడియస్ యు ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి కార్యాలయం ఎదుట ఆందోళన




**కడప ఇంచార్జ్ జులై 24 పల్లె వెలుగు** కడప ప్రొద్దుటూరు ఎంఈఓలైన గంగిరెడ్డి,సావిత్రిలు అత్యంత అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ వారికే వత్తాసు పలుకుతున్నారని,ఆర్జెడి వైఖరిని నిరసిస్తూ ఎంఈఓలను సస్పెండ్ చేయాలని కోరుతూ పిడిఎస్ యు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కడప నగరంలోని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ లేకుండా కార్పొరేట్,ప్రైవేట్ ప్లే స్కూల్స్ అనధికారికంగా అనుమతులు లేకపోయినప్పటికీ అనుమతులు ఇచ్చారని ఇందుకోసం ప్రతి నెల కడప,ప్రొద్దుటూరు ఎంఈఓలు గంగిరెడ్డి,సావిత్రిలు కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దగ్గర నుండి మామూలు తీసుకుంటున్నారన్నారుని ఆరోపించారు. కొత్త పాఠశాలల అనుమతుల విషయంలో లక్షలాది రూపాయలు తీసుకొని కనీస వసతులు లేకుండా అనుమతులు ఇచ్చారని ఇందులో స్వయానా పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శ్యామల్ కూడా బాగముందన్నారు.కడప ప్రొద్దుటూరు ఎంఈఓల వ్యవహారం పైన గత నెలలో ఉపాధ్యాయుల బదిలీలల్లో లక్షలాది రూపాయలు డబ్బులు తీసుకున్నారని స్వయాన కడప జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ ఆరోపణలతో నోటీసులు ఇచ్చినప్పటికీ జవాబు ఇవ్వకుండా ఉండడంతో ఆర్టికల్ ఆఫ్ చార్జీస్ ను జారీ చేశారని, ఇంతవరకు పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ స్పందించడం వేనక ఆంతర్యం ఏమిటిని ప్రశ్నించారు. అందుకే కడప ప్రొద్దుటూరు ఎంఈఓల అవినీతి అక్రమాల ప్రతి ఒక్క విషయంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ కూడా భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లను సస్పెండ్ చేయాలని వారికి మద్దతు పలుకుతున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ ను క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకులు కార్తీక్, పిడియస్ యు నగర నాయకులు రమణ,వెంకటేష్, సురేష్, శ్రీనివాసులు రెడ్డి, అక్రమ్,శివ,సుభాన్ భాష,ప్రసాద్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో దూకి మహిళ ఆత్మహత్య





**మంత్రాలయం,న్యూస్:–** మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో కురువ పద్మావతి (36)చెరువు లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మంత్రాలయం ఎస్సై శివాంజల్ తెలిపిన వివరాల మేరకు, వగరూరు గ్రామానికి చెందిన కురువ పద్మావతిని కంబళదిన్నె గ్రామానికి చెందిన నాగేంద్రతో వివాహం అయింది. అయితే భర్త నాగేంద్ర దాదాపు 12 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా,పుట్టినిల్లు అయిన వగరూరులోనే ఒంటరి జీవనం కొనసాగిస్తుండేది. అయితే గత ఏడు నెలల క్రితం ఆమెకు పక్షవాతం వచ్చి అనారోగ్యానికి గురైనది. మానసిక స్థితి సరిగా లేక 23 వ తేదీ బుధవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని, తీరా చూస్తే వగరూరు చెరువులో పడి మృతి చెందిన మృత దేహం తేలియాడుతూ కనిపించిందని, అనారోగ్యం సమస్య కారణంగా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయటం జరిగిందని ఎస్సై శివాంజల్ తెలిపారు.

# రైతు యమ్.ద్వారకానాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రములో సిబ్బందికి రెండో రోజు శిక్షణా కార్యక్రమం



## సహజ సిద్ద పద్దతులను అనురించే విధంగా సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలి.ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి మరియు డీపీఎం యస్.వి.ప్రవీణ్ కుమార్

**ముద్దనూరు జులై 24 పల్లె వెలుగు** ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె రెవెన్యూ గ్రామంలో పకృతి వ్యవసాయ అభ్యుదయ రైతు మునగల ద్వారాకనాథ్ రెడ్డి గారి పొలంలో సహజ సిద్ద పద్దతులను అనుసరించే విధానాలను క్షేత్ర స్థాయి సిబ్బందికి ప్రయోగాత్మకముగా క్షేత్ర సందర్శన ద్వారా చూపించి నట్లు ఏడీ ఏ కె.రామ మోహన్ రెడ్డి గారు మరియు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీపీఎం యస్.వి. ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ సహజ సిద్ద పద్దతులను అనుసరించే విధానాలను సిబ్బందికి వివరించారు.రాబోయే రోజుల్లో ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అంటే సహజ సిద్ద పద్దతుల ద్వారా పండించే ఉత్పత్తులను తినాలి అని అన్నారు.ప్రతి రైతు సహజ సిద్ద పద్దతుల వైపు మొగ్గు చూపేలా వారికి క్షేత్ర స్థాయి సిబ్బంది అవగాహన కల్పించాలి అన్నారు.తదుపరి మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు ద్వారాకనాథ్ రెడ్డి గారి పొలంలో ప్రయోగాత్మకముగా అమలు చేసే విధానాలను,తయారు చేసిన కాషాయాలను ,వాడుకునే విధానమును సిబ్బందికి క్షేత్ర స్థాయిలో ప్రయోగాత్మకముగా తెలుసుకున్నారు.విత్తనం వేసే ముందు బీజామృతం ద్వారా శుద్ధి చేసే పద్ధతిని వివరించారు. అలాగే విత్తనం వేయుటకు ముందుగా విత్తన గుళికలను తయారు చేసి వర్షధార పొడి భూముల్లో విత్తుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. సహజ సిద్ద పద్దతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధముగా సిబ్బంది శిక్షణలో మెళకువలు నేర్చుకొని రైతులకు ఉపయోగపడాలి అన్నారు.సహజ సిద్ద పద్దతులను అనుసరించే రైతులకు కావాల్సిన కషాయాలను అభ్యుదయ రైతు యమ్.ద్వారకా నాథ్ రెడ్డి స్వతహాగా తయారు చేసి తక్కువ ధరకె విక్రయిస్తారు అని కావాల్సిన రైతులు ఆ రైతు ను సంప్రదించి కొనుగోలు చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నాగ సుబ్బారాయుడు గారు మాట్లాడుతూ కషాయాలు గురించి,బీజా మృతం,ద్రవ జీవామృతం ,ఘన జీవామృతం తయారు చేసే విధానం,ఉపయోగ పడే విధనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది నూజహత్,ఐ. వి.రమణయ్య,రామ సుధ ,ముని భూపాలుడు, మరియు వ్యవసాయ,ఉద్యాన సిబ్బంది,ఆత్మ సిబ్బంది,అభ్యుదయ రైతులు రమణా రెడ్డి,లక్ష్మీ నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా అధికారులకు ఆరాధన ఆహ్వానం





**మంత్రాలయం ,న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ సప్త ఆరాధన మహెూత్సవాలు సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో, డీజీపీ లకు శుక్రవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలకు హాజరై స్వామి వారి కృప కటాక్షం పొందాలని కోరారు.

# ఆరాధన మహెూత్సవాలకు కర్నాటక హెూంమంత్రి, కన్నడ నటుడు శివరాజ్ కుమార్ కు ఆహ్వానం



**మంత్రాలయం, న్యూస్) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354వ సప్త ఆరాధన మహెూత్సవాలు సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆదేశాల మేరకు కర్నాటక రాష్ట్ర హెూం మంత్రి పరమేశ్వర్ , కన్నడ ప్రముఖ సినీ నటుడు శివరాజ్ కుమార్ లకు శుక్రవారం మఠం సహయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్ర స్వామి సప్త ఆరాధన ఉత్సవాలకు హాజరై స్వామి వారి కృప కటాక్షం పొందగలరని కోరారు.

# బిసి హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**మంత్రాలయం : –** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో ఉన్న బిసి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన సబ్ కలెక్టర్ భరద్వాజ్ ని, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి మాధవరం రాఘవేంద్ర రెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ మాట్లాడుతూ స్థానిక హాస్టల్ లో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. ఆ సమస్యలపై అనేకసార్లు విన్నవించిన ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని తెలిపారు. బీసీ హాస్టల్ లో త్రాగునీటి సమస్య అధికంగా ఉందని సరైన మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి అన్నారు. సబ్ కలెక్టర్ స్పందించి విద్యార్థులకు మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేసి సరైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



# జీరో పావర్టీ-పి-4 పై ముఖ్యమంత్రి సమీక్షా..

## ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడమే లక్ష్యం.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలి.. ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, తదితరులతో నిర్వహించిన విసి లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు..

**ఏలూరుచీఫ్ బ్యూరో, జూలై, 25పల్లె వెలుగు** సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు ఉద్దేశించబడిన వినూత్న కార్యక్రమమైన పి-4 కార్యక్రమాన్ని మనస్సుపెట్టి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి పి-4 పై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సిపిఓ వాసుదేవరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, సమగ్రశిక్షా ఎపిసి పంకజ్ కుమార్, పశుసంవర్ధకశాఖ జెడి గోవిందరాజులు, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్. రామ్మోహన్, మత్స్యశాఖ జెడి నర్సయ్య, జెడ్పి డిప్యూటి సిఇఓ భీమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. తొలుత పి-4 లోగోను ఆవిష్కరిస్తూ ఐయాం మార్గదర్శి క్యాప్షన్ తో లోగోతో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించగా, ఐయాం మార్గదర్శి బ్యాడ్జిని ముఖ్యమంత్రికి అధికారులు అందించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసిరావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. పి-4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతుందన్నారు. తెలుగు ప్రజలను ఎక్కడున్నా కార్యక్రమంలో మమేకం చేయాలన్నారు. కార్పోరేట్ సంస్థలు కలిసివచ్చేలా చూసే బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. స్థానిక ఎన్.ఆర్.ఐలు, పారిశ్రామిక వేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. బంగారు కుటుంబాల ప్రాధాన్యతలపై ఆగస్టు 10 నాటికి సర్వే పూర్తిచేయాలన్నారు. నేటి బంగారు కుటుంబాలు భవిష్యత్ లో మార్గదర్శకులుగా నిలవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తొలివిడతలో 15 లక్షల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా, 2 లక్షల వరకు మార్గదర్శకులను గుర్తించి పి-4 కార్యక్రమం మంచి ఫలితాలు సాధించేవరకు అవిశ్రాంత కృషిచేయాలన్నారు. అంతిమంగా ఉపాధిరావాలి.. పేదరికం పోవాలి..జీవన ప్రమాణాలు పెరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే కార్యక్రమాలు యధాతదంగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పి-4 అమల్లో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అనుసంధానించాలన్నారు. నీడ్ బేస్ లు ప్రాధమిక సర్వే పక్కాగా పూర్తిచేయలాన్నారు. బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శకుల ఎంపిక, నమోదు క్షేత్రస్థాయిలో వేగవంతంగా పూర్తిచేసి ఖచ్చితంగా ఆన్ లైన్లో నమోదు చేయాలన్నారు.



# కరాటే విజేతలను అభినందించిన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప ఇన్చార్జ్ జూలై 24 పల్లె వెలుగు** ఇటీవల కడప మునిసిపల్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియం నందు జెన్ షిటో ర్యూ కరాటే - డూ అసోసియేషన్ సెక్రటరీ విజయ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ లో బ్లాక్ బెల్ట్ సాధించిన అను ఏంజెల్, మేఘన, మహమ్మద్ ఆహ్వానం, మహమ్మద్ సఫ్వన్ లను అభినందించి సర్టిఫికెట్లు ప్రధానం చేసిన కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకేశ్ చంద్ర , టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్, కరాటి కోచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి పరకామణి సేవలో పాల్గొన్న మల్కాజిగిరి విలేకరులు...



**మల్కాజిగిరి పల్లె వెలుగు 25:** మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆదాబ్ హైదరాబాద్, ఘంటారావమ్, నేటిధాత్రి దినపత్రికలలో విలేకరులుగా పనిచేస్తున్న కుమ్మరి రాజు, ఎన్వి రమణ, తుపాకుల రమేష్ , శుక్రవారం తిరుమలలోని శ్రీవారి పరకామణి సేవలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ కుమ్మరి రాజు మాట్లాడుతూ గతంలో పరకాల సేవ కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకే ఉన్న అవకాశాన్ని ఇటీవల టీటీడీ సామాన్య ప్రజలకు కూడా సేవలో పాల్గొనే అవకాశం కల్పించడం, ఆ సేవలో తమకు అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

# కంపమళ్ల గ్రామంలో రాత్రిబస,పల్లె నిద్ర, కార్యక్రమం ఏర్పాటు



## ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 25 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పి కె ప్రమోద్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస , పల్లె నిద్ర ,కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కంపమళ్ళ ఫ్యాక్షన్ గ్రామంలో నేడు కోయిలకుంట్ల ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, బాలబాలికల పై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు, సైబర్ మోసాల బారిన పడకూడదని, గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే అనార్థాల గురించి తెలియజేశారు. అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని మోసపూరిత ఏపీకె ఫైల్ పై ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు వివరించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు. గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాధ్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాధ్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.



# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చందా గోపి పటేల్ నియామకం.





**కేసముద్రం, జులై 25 పల్లె వెలుగు** మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చందా గోపి పటేల్ రెండవసారి నియామకమయ్యారు. శుక్రవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వరి కన్వెన్షన్ హాల్ లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మగౌరవ తొలి కార్యచరణ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నుకాపు సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన చందా గోపి పటేల్ ను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్య దర్శిగా రెండవసారి నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నియామక పత్రం అందజేశారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా చందా గోపి మాట్లాడుతూ తనను ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, మానుకోట జిల్లా అధ్య క్షుడు నీలం శ్రీనివాస్, జిల్లా ముఖ్య సలహాదారు తుంపిళ్ల శ్రీనివాస్, జిల్లా ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపు అభివృద్ధికి కృషి చేస్తానని, తనను ఎన్నుకుని కులానికి మరింత సేవ చేసే అవకాశం కల్పించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చందా గోపి పటేల్ తెలిపారు.

# సోమప్ప అందరివాడు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 25** పద్మశ్రీ మాచాని సోమప్ప ఎమ్మిగనూరు ప్రజలే కాదు దేశం గర్వించదగ్గ మహామనిషి. ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ లో 100 అడుగుల స్థంభానికి జాతీయ జెండా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి మునిసిపాలిటీని ఆదేశించాడు. జాతీయ జెండా ఏర్పాటు చేస్తే మాచాని సోమప్ప సర్కిల్ పేరు క్రమంగా జెండా సర్కిల్ గా గుర్తింపు పొంది సోమప్ప సర్కిల్ పేరు కనుమరుగు అవుతుందని నేను జాతీయ జెండా ఏర్పాటును వ్యతిరేకించి విమర్శించాను. ఇందుకు సానుకూలంగా బాగా స్పందించారు. కానీ ఎమ్మెల్యే నాగేశ్వరరెడ్డి అనుచరులు మాత్రం జెండా ఏర్పాటు పై సమర్థించుకొంటూ సోషియల్ మీడియాలో ప్రచారం చేశారు. సోమప్ప విగ్రహం పక్కన 100 అడుగుల ఎత్తు భారీ నిర్మాణం తో జాతీయ జెండా ఏర్పాటు చేస్తే ఖచ్చితంగా భవిష్యత్తు లో సోమప్ప సర్కిల్. జెండా సర్కిల్ గా గుర్తింపు పొందడాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఇది చాలా కుట్రపూరిత చర్య. సోమప్ప అందరివాడు కాబట్టి పార్టీల భేదాలను వదిలి జెండాను మరో స్థలం లో పెట్టించే విధంగా చేయండి. సోమప్ప ని గౌరవిస్తూ అధికారం ఉన్న నాగేశ్వరరెడ్డి జెండా ఏర్పాటు విరమించుకొంటే ప్రజలు సంతోషిస్తారు, గౌరవిస్తారు. జెండా ఏర్పాటు పై రానున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో వైసీపీ, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకించాలి మున్సిపల్ కమీషనర్ ను నిలదీయాలి. పార్టీల కండువాల గురించి వృధా విమర్శలు మానుకొని జాతీయ జెండా ఏర్పాటుకు మరో స్థలం ఏర్పాటు చేయించండి. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

# రైతులు అవగాహన సదస్సు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 25** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె, గార్లదిన్నె గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శశిధర్ %+ఎ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %ూా% సోమన్న %ఖ% కిరణ్ కుమార్ గ్రామ పెద్దల రైతులు పాల్గొన్నారు.

## భారత్‌తో నాలుగో టెస్ట్.. సరికొత్త రికార్డులు సృష్టించిన జో రూట్!

భారత్‌తో జరుగుతోన్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. 15,291 పరుగులతో సచిన్ టెండుల్కర్ మొదటి స్థానంలో ఉన్నాడు. మాస్టర్ బ్లాస్టర్ 200 మ్యాచ్‌లు ఆడి 51 శతకాలతో ఈ పరుగులు పూర్తి చేశాడు.

# విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులపై మంత్రి నారాయణ కీలక ప్రకటన




విశాఖపట్నం, విజయవాడ మెట్రో మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ రెండు ముఖ్య నగరాల మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో ఇందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కిలోమీటర్లు పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫేజ్-2లో మరో 30 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. విజయవాడ మెట్రో రైలుకు మరో రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు.

# కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్తు ప్రత్యేక విడత ప్రవేశాలు



**కేసముద్రం, జులై 25( పల్లె వెలుగు:**డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ (దోస్త్) ప్రత్యేక ప్రవేశాలు ప్రారంభమైనట్లు కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రాజు తెలిపారు. ఈనెల 25 నుండి 31 వరకు కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకుని బి.ఎ, బి.కామ్, బి.ఎస్సీ కోర్సులలో ప్రవేశం పొందవచ్చని, విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. వివరాలకు 7780701084, 7995911680 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ములుగు జిల్లా రైతులకు వానమ్మ భరోసా నిచ్చింది

## ఆనందంలో అన్నదాత పరుగులు
## జోరందుకున్న వరి నాట్లు
## కూలీలకు పెరిగిన డిమాండ్

**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూలై 25 :** ములుగు జిల్లా రైతులు మట్టి పిసికి నారు పీకి నాటు వేస్తే గాని కడుపులో పిడికెడు అన్నం తినే కష్ట జీవులు మన రైతాంగం. నెల నుండి కురిసి కురియని వర్షాలతో వానాకాలం సాగుపై నీలి నీడలు కమ్ముకున్న తరుణంలో ఒక్క సారిగా కురిసిన వానతో అన్నదాతలో సాగుపై ధీమా ఏర్పడింది. వర్షాలు కురుస్తాయన్న ధీమాతో నాటిన ఆరుతడి పంటలు దక్కుతాయో లేదోనన్న ఆందోళనలో ఉన్న రైతన్నకు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఊరటనిచ్చాయి. నైరుతి రుతుప వనాల జాడలేక చెరువులు, కుంటల్లో నీరు లేక, భూగర్భ జలమట్టం అడుగంటి ఉక్కిరి బిక్కిరి అవు తున్న రైతులకు బుధవారం కురిసిన వాన భరోసా నిచ్చింది. అయినప్పటికీ వరుణుడు కరిణించి ఆశిం చిన రీతిలో వానలు కురిస్తే తప్ప రైతుల సాగు ప్రశ్నార్థకంగా మారనుంది. చెరువులు, కుంటలు నిండటంతో పాటు భూగర్భ జలమట్టం పెరిగే వరకు వానలు కురియాలని రైతులు ప్రార్థిస్తున్నారు.

**ఊపందుకున్న వరి సాగు** వర్షాలు కురియక బావుల్లో నీరు లేక వరి సాగ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటివరకు 40 శాతం మాత్రమే వరినాట్లు కాగా, మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో వరిసాగు ఊపందుకుంది. ట్రాక్టర్లతో దున్నిస్తూ రైతులు పొలాల బాట పట్టారు. అధిక శాతం రైతులు వరిసాగుపైనే ఆధార పడటంతో ట్రాక్టర్లకు గిరాకీ పెరిగింది. వరి నారు ముదరకముందే నాటు వేయాలన్న ఆతృతలో రైతు లు సాగుపై దృష్టి సారించారు. దీంతో వరినాట్లు ముమ్మరం కానున్నాయి.



**వలస కూలీలకు డిమాండ్** కూలీలకు స్థానికంగా కొరత ఏర్పడటం, ఉన్న కూలీలతో వ్యయం పెరుగుతుండటంతో వలస కూలీల వైపు రైతులు దృష్టి సారిస్తున్నారు. మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా నుంచి వచ్చిన కూలీలు గుత్త చొప్పున వరినాట్లు వేస్తుండటంతో వ్యయ భారం తగ్గుతోంది. నారు పీకడం, నారు గుంజడం, నాట్లు వేయడం వంటి పనులు వలస కూలీలే చేస్తు న్నారు. ఒక్కో ఎకరానికి రూ.5వేలు తీసుకుంటుండ గా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతులంతాసాగులో నిమగ్నమవ్వడంతో రూ.5.500 వరకు డిమాండ్ చేస్తున్నారు. నారు ముదిరే దశకు చేరడం తో వ్యవసాయ పనులు ముమ్మరం చేస్తూ అడ్వాన్స్ ఇచ్చి కూలీలను బుక్ చేసుకుంటున్నారు.

## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**కేసముద్రం, జులై 25(పల్లె వెలుగు** నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు, తాళ్లపూసపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేటి కొమురయ్య అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శుక్రవారం రేషన్‌కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేసి మాట్లాడుతూ మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు లబ్ధిదారులకు అందజేయడమే తమ లక్ష్యమన్నారు. ఇప్పటికే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, నిర్మాణం జరుగుతుందన్నారు. అందరికీ మొదటి విడత బిల్లులు సైతం పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచర్ల రాములు, రేషన్ డీలర్ గొర్రె వెంకన్న పాల్గొన్నారు.

## ఎఎస్ఐ పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ సదయ్య.



**కేసముద్రం, జులై 25(పల్లె వెలుగు:** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలోని ముగ్గురు పోలీసు అధికారులకు ఇటీవల పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కేసముద్రం పోలీస్ స్టేషన్‌కు చెందిన 1990 బ్యాచ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆర్.సదయ్య (పీసీ నెం. 2106) అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేస్తూ కొత్త పదవిలో మరింత నిబద్ధత, సమర్థతతో సేవలందించాలని సూచించారు. ప్రజల సమస్యలపై స్పందన, నైతిక విలువలు, క్రమశిక్షణ వంటి అంశాల్లో ఆదర్శంగా నిలవాలని ఎస్పీ తెలిపారు. ప్రజలతో మమేకం అయ్యే విధంగా పని చేయాలని, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింతగా బలపరచాలని, సేవలో నిష్ట, నిజాయితీకి ప్రాధాన్యత ఇవ్వాలని. యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం మరింత సేవలు అవసరమవుతాయని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు.

## హెచ్‌సీఏ బాధ్యతలు జస్టిస్ నవీన్ రావుకు అప్పగింత
### పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించిన తెలంగాణ హైకోర్టు
### వరుస అరెస్టుల నేపథ్యంలో అసోసియేషన్ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగింత
### హెచ్‌సీఏ అక్రమాల కేసులో కొనసాగుతున్న దర్యాప్తు

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఒక కీలక ఉత్తర్వును జారీ చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పర్యవేక్షణ బాధ్యతలను జస్టిస్ నవీన్ రావుకు అప్పగించింది. హెచ్‌సీఏలో వరుస అరెస్టులు జరుగుతున్న నేపథ్యంలో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. అసోసియేషన్ వ్యవహారాలను ఇకపై జస్టిస్ నవీన్ రావు పర్యవేక్షిస్తారు. హెచ్‌సీఏ అక్రమాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా ప్రధాన కార్యదర్శి దేవరాజ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అధ్యక్షుడు జగన్మోహన్ రావు, కోశాధికారి సీజే శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆ క్లబ్ అధ్యక్షురాలు కవితను అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. జగన్మోహన్ రావు నకిలీ పత్రాలతో అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు సీఐడీ ప్రాథమికంగా గుర్తించింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రయోగ వేదికపై జీఎస్ఎల్వీ-ఎఫ్16



జీఎస్ఎల్వీ-ఎఫ్16 ప్రయోగ ఏర్పాట్లలో షార్‌లో శాస్త్రవేత్తలు బిజీగా ఉన్నారు. ఈనెల 30న తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ థావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ప్రయోగించే ఈ రాకెట్ ద్వారా 'నిసార్' ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపనున్నారు. 2,392 కిలోల బరువుండే ఈ శాటిలైట్‌ను నాసా-ఇస్రో సంయుక్తంగా రూపొందించాయి. వెహికల్ అసెంబ్లీ బిల్డింగ్ (వ్యాబ్)లో మూడు దశల అనుసంధాన పనులు పూర్తి చేసుకున్న జీఎసఎల్వీ-ఎఫ్16 రాకెట్‌ను రెండో ప్రయోగ వేదికకు తరలించారు. అక్కడ రాకెట్‌కు శాస్త్రవేత్తలు శుక్రవారం అన్ని దశల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి, గ్లోబల్ తనిఖీలు చేసి పరీక్షలు నిర్వహించారు. ఆదివారం రిహార్సల్, ప్రీ కౌంట్‌డౌన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రయోగానికి సంబంధించిన మిషన్ సంసిద్ధత సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నారు.

## కుప్పంలో మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి ఆత్మహత్యాయత్నం
### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ప్రశాంతి



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూలై 25 :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మహిళా కానిస్టేబుల్ ప్రియుడి ఇంటి ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. ప్రశాంతిని మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రశాంతి శరీరం సుమారు 80 శాతం కాలిపోవడంతో ఆమెకు మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు రెఫర్ చేయగా ప్రత్యేక అంబులెన్స్ లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. కాలిన గాయాలతో రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడిచారు. ఈ ఘటనపై కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో కానిస్టేబుల్ గా ప్రశాంతి పనిచేస్తుంది. గురువారం రాత్రి ఆమె ప్రియుడైన కుప్పం మండలం మార్వాడకు చెందిన వాసు ఇంటి ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. నిందితుడైన వాసు మరో యువతులు పెళ్లి చేసుకోవడంతోనే ఈ ఘటన జరిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## నేహారెడ్డి అక్రమ నిర్మాణాల పరిశీలన



భీమిలి బీచ్‌లో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి చేపట్టిన అక్రమ నిర్మాణాలతో పర్యావరణ నష్టంపై అంచనా వేసేందుకు నిపుణుల కమిటీ రంగంలోకి దిగింది. శుక్రవారం బీచ్‌లో పర్యటించిన బృందం ఆ అక్రమ నిర్మాణాలు, తొలగించిన ప్రాంతాలను పరిశీలించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎం.శ్రీరామకృష్ణ, తీర ప్రాంత నిర్వహణ సంస్థ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ వీవీఎస్ శర్మ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ పీవీ ముకుందరావు, కేంద్ర పర్యావరణ విభాగం శాస్త్రవేత్త దుప్పల సౌమ్య, అదే శాఖకు చెందిన శాస్త్రవేత్త సీహెచ్ మురళీకృష్ణ ఈ బృందంలో ఉన్నారు. ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ వేసిన మూర్తియాదవ్ నుంచి వివరాలు సేకరించారు. సమగ్ర సమాచారంతో పర్యావరణ నష్టాన్ని అంచనా వేసి, దానికి ఎంత మొత్తం వసూలు చేయాలో సూచిస్తూ హైకోర్టుకు నివేదిక సమర్పించనున్నారు. కోస్తా నియంత్రణ మండలి పరిధిలో ముందస్తు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారని పేర్కొంటూ జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ కొన్నాళ్ల కిందట హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అక్రమ నిర్మాణాలన్నింటినీ కూల్చివేయాలని గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ)ని ఆదేశించింది. అక్రమ నిర్మాణాల ఫలితంగా తీరప్రాంత పర్యావరణానికి ఏమేరకు నష్టం వాటిల్లిందో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో పర్యావరణానికి నష్టం చేకూర్చారంటూ నేహారెడ్డి, ఆమె భర్త రోహిత్‌రెడ్డి, అవ్యాన్ రియల్టర్స్‌పై భీమిలి పోలీస్ స్టేషన్‌లో పీసీబీ అధికారులు కేసు పెట్టారు.

## పాత్రధారులైపోయారు... ఇక సూత్రధారుల వంతు

'లిక్కర్ స్కామ్‌లో పాత్రధారులు అయిపోయారు. ఇక సూత్రధారుల వంతు రాబోతుంది' అని మంత్రి సత్యకుమార్ అన్నారు. విజయవాడలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ప్రపంచంలోనే ఇది అతిపెద్ద స్కామ్. ప్రజాధనం దోచుకోవడమే కాకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకున్నారు. కల్తీ మద్యం తాగి వేలాది మంది మంచాన పడ్డారు. చీప్ లిక్కర్ తాగి కిడ్నీలు చెడిపోయిన వారి సంఖ్య 91 వేలకు, లివర్ పాడైన వారి సంఖ్య 14 వేల నుంచి 20 వేలకు, పక్షవాతం కేసులు 7,700లకు చేరాయి. ఈ స్కామ్ దర్యాప్తును దారి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. గతంలో వైసీపీ నేత కేతిరెడ్డి ఉదయం తిరిగి సాయంత్రం ఖాళీ స్థలాలను కబ్జాలు చేసేవాడు. ఇప్పుడు అ అవకాశం లేక అమరావతిపై వ్యాఖ్యలు చేస్తున్నాడు' అని మంత్రి అన్నారు.

## సంజీవ్ నగర్ ప్రాంతం మక్కా మసీద్ కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని
### మున్సిపల్ కమిషనర్ వినతి ఏపీ మహిళా సమాఖ్య



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 25** ఎమ్మిగనూరు పట్టణంలో సంజీవి నగర్ సమీపంలో ఉన్న మక్కా మసీద్ దగ్గర లో ఉన్న కాలనీవాసులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రోజున ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వాణి, ఈరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవ్ నగర్ ప్రాంతంలో నీటి కొరత అధికంగా ఉందని గత కొన్ని సంవత్సరాల నుండి ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ కాలనీకి సంబంధించి ఎటువంటి తాగినీటి పైప్ లైన్ లేక బోరు నీళ్లను తాగడం వల్ల అనారోగ్యానికి గురై హాస్పిటల్ పాలవుతున్నారని వారు తెలిపారు. స్పెషల్ గ్రేడ్ వన్ స్థాయి మున్సిపాలిటీ నీటి సమస్య ఉండడం బాధాకరమని, కానీ ఆ కాలనీ ప్రజలుకు ఎటువంటి సదుపాయాలు లేకపోయినా మున్సిపాలిటీ పనులు చెల్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే మున్సిపల్ కమిషనర్ స్పందించి తాత్కాలికంగా ఆ కాలనీకి మూడు రోజులకు ఒకసారి తాగినీటి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి కాలనీ ప్రజలను ఆదుకోవాలని వారు తెలిపారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలతో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య కార్యకర్తలు రాములమ్మ, రమీజా, షబానా, శ్యామలమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ఓ కేడీ..: షర్మిల

రాష్ట్రానికి హెూదాను ఇస్తానని మోసం చేసిన ప్రధాని మోదీ ఓ కేడీ అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. శుక్రవారం విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. విభజన హక్కుల సాధనకు రాష్ట్ర ఎంపీలు పార్లమెంటులో ఎందుకు కొట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని జగన్ దోచుకుతిన్నాడని తెలిసీ హామీలు ఇచ్చిన చంద్రబాబు... అధికారంలోకి వచ్చాక రాష్ట్రం ఆర్థికం దివాలా తీసిందంటూ హామీల అమలును వాయిదాలు వేయడాన్ని షర్మిల తప్పుపట్టారు. నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడని నిలదీశారు.



## పదేళ్ల కల ప్రజాపాలనలో నిజమైంది
### తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు

రేషన్ కార్డులకోసం పదేళ్ల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం తో తెరపడిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మోత్కూరులో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. నిరుపేదలందరూ కడుపునిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో తమ ప్రభుత్వం నూతన రేషన్‌కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ లో తొలుత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తన తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజల ఆ కాంక్షలను విస్మరించిందని, అందుకే ప్రజలు గత ఎన్నికల్లో బీఆర్ఎసకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారన్నారు. బునాదిగాని కాల్వకు భూసేకరణ మోత్కూరు మండ లం పాటిమట్ల వద్ద ఆగిపోయిందని, కలెక్టర్, ఆర్డీవో చొరవ తీసుకుని భూసేకరణ పూర్తి చేయాలని కోరారు.రైతులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బునాదిగాని కాల్వకు రూ. 267కోట్లు మంజూరు చేయించానని, కాల్వ పూర్తయి తే మోత్కూరు, అడ్డగూడూరు మండలాలు సస్యశ్యామలమవుతాయన్నారు. మోత్కూరు బీసీ హాస్టల్ వార్డెన్ జూనియర్ కళాశాల విద్యార్థులను చేర్చుకోవడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే పరిశీలించి తగిన చర్య తీసుకోవాలని వేదికపైన ఉన్న బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి యాదయ్యకు సూచించారు. కలెక్ట ర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు అందుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. రెండు నెలల్లో బునాదిగాని కాల్వకు భూసేకరణ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**ఇల్లు, రేషన్ కార్డు వచ్చింది** లబ్ధిదారుల నుంచి మండలంలోని అనాజిపురానికి చెందిన వల్లందాసు మమత మాట్లాడు తూ ఐదేళ్ల క్రితం భర్త మృతి చెందాడని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్‌బెడ్ రూమ్, రేషన్ కార్డు కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా రాలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఒక్కసారి దరఖాస్తు చేసుకోగానే ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్‌కార్డు వచ్చిందన్నారు. ఎన్ఎఫబీఎస కింద రూ.20వేలు వచ్చాయన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com